# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 79 శుక్రవారం 21, నవంబర్ 2025 పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


## గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం

**గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం**

**సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు**



05



## ప్రజాసమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలి

**ప్రభుత్వ స్థలాలో నిర్మించిన పెదల ఇండ్లు రెగ్యులరైజ్ చేయాలి**

**మత్తుకు బానిసైన యువతను బయటికితెచ్చే ప్రయాత్నం చేస్తాం**

**బీజేపీ కేసులు పెట్టి బలపడాలని చూస్తోంది**

**కాంగ్రెస్ పెదలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు**

**జాగృతి జనం బాట కార్యక్రమంలో కల్వకుంట్ల కవిత**

05



# దేశమంతటా సన్న బియ్యం ఇవ్వండి

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ పథకం విజయవంతమైంది

హిరంగ మార్కెట్లో ధరలు స్థిరపడ్డాయి

రూ. 1468 కోట్ల సబ్సిడీ విడుదల కోరిన రాష్ట్రం

**హైదరాబాద్, ప్రజాస్వరం:**

తెలంగాణలో అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం విజయవంతమైందని, ఈ పథకాన్ని దేశమంతటా విస్తరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా, పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ తగ్గిందని, బహిరంగ మార్కెట్లో ధరలు స్థిరపడ్డాయని సీఎం వివరించారు. ప్రజలు తినే బియ్యాన్ని పంపిణీ చేయాలనే ఆశించిన లక్ష్యం నెరవేరిందని చెప్పారు. గురువారం ఉదయం హోటల్ తాజ్ కృష్ణాలో జరిగిన ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు సహా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**కేంద్ర సాయం కోరిన తెలంగాణ**

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తగిన ..మిగతా 2లో

## హైదరాబాద్‌లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్ట్

**సీఎం రేవంత్ రెడ్డితో అనలాగ్ ఏఐ సీఈవో భేటీ**

02



# కొలువుదీరిన నితీశ్ ప్రభుత్వం

10వ సారి ముఖ్యమంత్రిగా నితీశ్ ప్రమాణం

హాజరైన ప్రధాని మోడీ సహా కీలక నేతలు

ఏపీ సీఎం చంద్రబాబు కూడా హాజరు

**హైదరాబాద్, ప్రజాస్వరం**

బీహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) నాయకత్వంలో మరోసారి ప్రభుత్వం ఏర్పడగా, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ గురువారం పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. పట్నాలోని గాంధీ మైదానంలో జాతీయ నాయకుల సమక్షంలో జరిగిన ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం భారీ జనసందోహం మధ్య జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితరులు హాజరవ్వడం ..మిగతా 2లో

# కేటీఆర్ పై కక్షసాధింపు చర్యలు

**ప్రశ్నించే గొంతులను ప్రభుత్వం నొక్కే ప్రయత్నం**

**పూర్తి పారదర్శకతతో ఫార్ములా ఈ రేసు**

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచిన కేటీఆర్**

**అక్రమ కేసులు అప్రజాస్వామికం**

**మాజీ మంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్, ప్రజాస్వరం:**

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నాడని బీఆర్ఎస్ ..మిగతా 2లో

# కేటీఆర్ ప్రాసిక్యూషన్

ఈ కారు రేసు కేసులో కీలక పరిణామం

కేటీఆర్ విచారణకు ప్రభుత్వ అనుమతి

క్యాబినెట్ అనుమతి లేకుండా నిధుల విడుదల

పలువురు అధికారులను విచారించే చాన్స్

త్వరలో చార్జ్ షీట్ దాఖలు చేయనున్న ఏసీబీ



**హైదరాబాద్, ప్రజాస్వరం:**

ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో భారీగా ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు జరుపుతున్న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి కీలక పురోగతి లభించింది. మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్ చేపట్టేందుకు అవసరమైన గవర్నర్ అనుమతిని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంజూరు చేశారు. ఈ అనుమతి రావడంతో కేసు దర్యాప్తు ..మిగతా 2లో


## రాజమౌళిని జైల్లో పెట్టాలి..

**హనుమంతుడిపై రాజమౌళి వ్యాఖ్యల దుమారం**

**ఆయన సినిమాను బహిష్కరించండి**

**దేవుడిపై నమ్మకం లేకపోతే వారి పేరుతో సినిమాలు ఎందుకు తీస్తున్నారన్న రాజాసింగ్**

**'బాహుబలి'లో శివలింగాన్ని ఎత్తించి కోట్లు సంపాదించారని మండిపాటు**



02

# ఇప్పుడు రేవంత్ ఏం చేస్తారో?

గవర్నర్ ఆమోదం రావొద్దని సీఎం కోరుకున్నారు

ఈ కార్ రేస్ లో కేటీఆర్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

కేసీఆర్ ఆస్తులు జప్తు చేసి జైలుకు పంపుతామన్నారు

ఆయన పంపకుండా కేంద్రంపై నెపం వేస్తున్నారు

బీజేపీ నేతల మధ్య అభిప్రాయ భేదాలు అవాస్తవం

నాపై ఎవరికైనా అభిప్రాయ భేదాలు ఉంటే తీసేయండి



**హైదరాబాద్, ప్రజాస్వరం:**

ఈ కార్ రేస్ అంశంపై కేటీఆర్ ను విచారణ చేసేందుకు గవర్నర్ ఆమోదం రావొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్ రేస్ అంశంపై కేటీఆర్ పై సీఎం ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్, కేటీఆర్(ఆర్ కే ) పాలన కొనసాగుతోందని ఆయన విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ ఆస్తులు జప్తు చేసి జైలుకు ..మిగతా 2లో

# నిశ్శబ్దశక్తి నాబార్డ్

నాబార్డ్ భవిష్యత్తు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మలుస్తోంది

రైతుల కోసం దృఢ సంకల్పంతో ముందుకు

నాబార్డ్ ఎర్త్ సమ్మిట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

21వ శతాబ్దానికి అనువైన సంస్థలను తెలంగాణ నిర్మిస్తుంది

వ్యవసాయంలో ఏఐ వినియోగం విలాసం కాదు నేడు అది అవసరం

నాబార్డ్ ఎర్త్ సమ్మిట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, ప్రజాస్వరం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ముందుకెళ్తోంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన మాదాపూర్ లోని హైటెక్స్ లో ఏర్పాటుచేసిన నాబార్డ్ మొదటి ఎర్త్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలోనే అతి పెద్ద రుణమాఫీలలో ఒకదాన్ని అమలు చేసి, ..మిగతా 5లో



# కేటీఆర్ ప్రాసిక్యూషన్

మొదటిపేజీ తరువాయి

కీలక దశలోకి ప్రవేశించింది. త్వరలోనే ఏసీబీ ఈ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడానికి సన్నద్ధమవుతోంది.

**కేసు నేపథ్యం**

హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించేందుకు 2022లో రాష్ట్ర ప్రభుత్వం ఫార్ములా E ఆపరేషన్స్ లిమిటెడ్ (FEO), మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (MA&UD) శాఖ, 'ఏస్ నెక్స్ట్ జెన్' సంస్థల మధ్య త్రిపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంది. గ్లోబల్ ఈవెంట్ నిర్వహణ పేరిట హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) ద్వారా రేస్ నిర్వాహకులకు రూ.54.88 కోట్ల చెల్లింపులు జరిగాయి. అయితే, ఈ చెల్లింపులు సరైన పరిపాలనా అనుమతులు లేకుండా, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా, ఎన్నికల మోడల్ కోడ్ అమల్లో ఉన్న సమయంలో జరిగాయని ఏసీబీ తన దర్యాప్తులో గుర్తించింది. అదే విధంగా, ప్రధాన ఒప్పందం పూర్తిగా అమల్లోకి రాకముందే భారీ రుణాలు, అడ్వాన్స్‌లు, అంతర్జాతీయ చెల్లింపులు జరిపినట్లు ఏసీబీ ఆరోపిస్తోంది. విదేశీ మారకం (FEMA) నిబంధనలను కూడా ఉల్లంఘించినట్లు ఎన్వెస్టిగేషన్‌లో బయటపడినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

**కేటీఆర్ పాత్రపై ఏసీబీ ఆరోపణలు**

ఆ సమయంలో నగరాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఈ చెల్లింపులకు ఆమోదం ఇచ్చారని, వాటిని వేగవంతం చేశారని ACB FIRలో పేర్కొన్నది. చెల్లింపుల సమయాన HMDA, MA&UD శాఖలపై కేటీఆర్‌కు ప్రత్యక్ష పర్యవేక్షణ బాధ్యత ఉందని ఏసీబీ వాదన. ఈ కేసులో మాజీ ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్, HMDA మాజీ చీఫ్ ఇంజినీర్ BLN రెడ్డి తదితర అధికారులు కూడా నిందితులుగా ఉన్నారు.

**విచారణకు హాజరైన కేటీఆర్**

ఈ కేసులో ఇప్పటికే పలు సార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. హైకోర్టులో దర్యాప్తు నిలిపివేయాలని కేటీఆర్ వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. తనపై కేసు రాజకీయంగా ప్రేరేపితమని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగలేదని ఆయన పలు సందర్భాల్లో స్పష్టం చేశారు.

**గవర్నర్ అనుమతితో దర్యాప్తుకు ఊతం**

కేటీఆర్ ప్రజా ప్రతినిధి కావడంతో, ఆయనపై అధికారిక ప్రాసిక్యూషన్ ప్రారంభించడానికి గవర్నర్ అనుమతి తప్పనిసరి. ఈ నేపథ్యంలో ఏసీబీ గతంలో గవర్నర్‌కు సిఫారసులు పంపింది. కేటీఆర్ పాత్రపై తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని ఏసీబీ లేఖలో పేర్కొంది. తాజాగా ఆ ఫైల్‌పై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకం చేశారు. గవర్నర్ అనుమతి రావడంతో, ఏసీబీ ఇప్పుడు పూర్తి స్థాయి న్యాయపరమైన చర్యలకు సిద్ధమైంది. కీలక అధికారుల వాంగ్మూలాలు, బ్యాంక్ ట్రాన్సాక్షన్ వివరాలు, విదేశీ చెల్లింపుల రికార్డులు, ఒప్పందాల ప్రక్రియలో జరిగిన ఉల్లంఘనల ఆధారాలు సేకరించిన అనంతరం చార్జ్‌షీట్ ఫైల్ అయిన తర్వాత కేసు ట్రయల్ దశకు వెళ్లనుంది. ఈ కేసు ఫలితం తెలంగాణ రాజకీయాలపై, ముఖ్యంగా బీఆర్ఎస్ మరియు ప్రభుత్వంపై, గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# రాజమౌళిని జైల్లో పెట్టాలి.. ఆయన సినిమాను బహిష్కరించండి

- **హనుమంతుడిపై రాజమౌళి వ్యాఖ్యల దుమారం**
- **ఆయన సినిమాను బహిష్కరించండి**
- **దేవుడిపై నమ్మకం లేకపోతే వారి పేరుతో సినిమాలు ఎందుకు తీస్తున్నారన్న రాజాసింగ్**
- **'బాహుబలి'లో శివలింగాన్ని ఎత్తించి కోట్లు సంపాదించారని మండిపాటు**

హైదరాబాద్, ప్రజాస్వరం:

ప్రముఖ సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఓ కార్యక్రమంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసిన రాజమౌళిని జైల్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ వీడియోను విడుదల చేశారు. దేవుళ్లపై నమ్మకం లేనప్పుడు, వారి పేరుతో సినిమాలు తీసి కోట్లాది రూపాయలు ఎందుకు సంపాదిస్తున్నారని రాజమౌళిని నిలదీశారు. ప్రభాస్‌తో 'బాహుబలి' సినిమా తీసి, అందులో శివలింగాన్ని ఎత్తించి కోట్లు సంపాదించుకుని, ఇప్పుడు హిందూ దేవుళ్లపై నమ్మకం లేదని మాట్లాడటం సరికాదన్నారు. హిందూ ధర్మంపై అభిమానం లేని రాజమౌళి సినిమాలను హిందువులంతా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. 'వారణాసి' సినిమా ప్రచారం కోసమే ఇలా మాట్లాడారా, లేక నిజంగానే నాస్తికులా అనే విషయంపై రాజమౌళి స్పష్టత ఇవ్వాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. రాజమౌళి హిందూ దేవుళ్లను కించపరచడం ఇది మొదటిసారి కాదని, గతంలో రాముడు, కృష్ణుడిపై కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తుచేశారు. ఇలాంటి దర్శకుడిపై హిందువులు ఫిర్యాదులు చేయాలని ఆయన కోరారు.

# కేటీఆర్ పై కక్షసాధింపు చర్యలు

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికమన్నారు. కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ఠ అని ఆయన విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సీఎం రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారు. కేటీఆర్‌కు అండగా ఉంటాం అని హరీశ్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ది పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయకక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట ఇది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేస్తుండటం దుర్మార్గం. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ 'రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ది పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం.' అని ట్వీట్ చేశారు.

# కొలువుదీరిన నితీశ్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా వేడుకకు విచ్చేశారు. వారిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ముఖ్యులు. రాష్ట్ర, జాతీయ నాయకత్వం ఒక వేదికపై ప్రత్యక్షమవడంతో గాంధీ మైదానం రాజకీయ సంఘటనలకు కేంద్రబిందువుగా మారింది.



**ఎన్డీయే ఎమ్మెల్యేల ఏకగ్రీవ నిర్ణయం**

ఇప్పటికే బుధవారం నిర్వహించిన ఎన్డీయే ఎమ్మెల్యేల సమావేశంలో నితీశ్ కుమార్‌ను శాసనసభలో ఎన్డీయే పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను కలుసుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసేలా ప్రతిపాదన సమర్పించారు. దీనితో గురువారం భారీ ఏర్పాట్ల మధ్య ప్రమాణవిధి జరిగింది. ఉప ముఖ్యమంత్రులుగా సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హా జేడీయూ-బీజేపీ కీలక భాగస్వామ్యానికి సంకేతంగా బీజేపీ నాయకులు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హా ఇద్దరూ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. ఎన్డీయే కూటమి అంతర్గత సమతుల్యత, కుల, ప్రాంతీయ ప్రతినిధిత్వాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఇద్దరికి కీలక స్థానాలు ఇవ్వడంతో రాజకీయ విశ్లేషకులు దీన్ని వ్యూహాత్మకంగా భావిస్తున్నారు.

**బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం**

తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ప్రదర్శన చరిత్రాత్మకమైందని చెప్పాలి. మొత్తం 243 స్థానాలున్న బిహార్ అసెంబ్లీలో ఎన్డీయే 202 సీట్లు దక్కించుకుని స్పష్టమైన మెజార్టీ సాధించింది. ఈ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన పార్టీ బీజేపీ.

**పోటీ చేసిన సీట్లు: 101**

**గెలిచిన సీట్లు: 89**

**స్ట్రైక్ రేట్: 88%**

బిహార్ రాజకీయాల్లో బీజేపీ ఇప్పటివరకు సాధించిన అతిపెద్ద విజయం ఇదేనని పార్టీ నేతలు పేర్కొన్నారు. జేడీయూ కూడా 101 సీట్లలో పోటీ చేసి 85 స్థానాల్లో విజయం సొంతం చేసుకుంది. నీతీశ్ కుమార్ వ్యక్తిగత ప్రతిష్ట, పరిపాలన అనుభవం పార్టీ విజయానికి తోడ్పడిందని విశ్లేషకుల అభిప్రాయం.

**కూటమి భాగస్వాముల ప్రాతినిధ్యం**

మొత్తం 28 మంది మంత్రులతో కొత్త కేబినెట్ ఏర్పాటైంది.

బీజేపీ: 14 మంది
జేడీయూ: 9 మంది
లోక్ జనశక్తి పార్టీ (రాంవిలాస్): 2 మంది
రాష్ట్రీయ లోక్ మోర్చా (RLM): 1
హిందుస్థాని అవామ్ మోర్చా (HAM):1

**19 ఏళ్ల రాజకీయ అధ్యాయం**

**పదోసారి సీఎం అయిన నీతీశ్**

నీతీశ్ కుమార్ బిహార్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతగా ఎదిగారు. ఇప్పటి వరకు ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలం దాదాపు 19 సంవత్సరాలు. 2000లో ఏడురోజులు మాత్రమే సీఎంగా పనిచేసిన మొదటి పదవీకాలం నుంచి ఇప్పటి పదో ప్రమాణ స్వీకారంతో ఆయన రాజకీయ ప్రస్థానం ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. ప్రశాసనానికి చేసిన సంస్కరణలు, మహిళల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, న్యాయవ్యవస్థ బలపడేలా చేసిన చర్యలు ఆయన పాలనలో ముఖ్యంగా ప్రస్తావించబడతాయి.

**జాతీయంగా చర్చనీయాంశమైన సుప్రీం కోర్టు వ్యాఖ్యలు**

ఇక ఇదే సందర్భంగా రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లులపై నిర్ణయం తీసుకునే గడువు విధించడం తగదన్న సుప్రీం కోర్టు తాజా వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. గవర్నర్ వ్యవస్థ, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలపై ఈ తీర్పు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడటం, నీతీశ్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించడం రాష్ట్ర రాజకీయాలకు కొత్త దిశగా భావిస్తున్నారు. కూటమి స్థిరత్వం, పరిపాలనలో సంస్కరణలు, అభివృద్ధి వేగవంతం చేయడం కొత్త ప్రభుత్వానికి ప్రధాన సవాళ్లు కానున్నాయి.



# హైదరాబాద్‌లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్ట్

- **సీఎం రేవంత్ రెడ్డితో అనలాగ్ ఏఐ సీఈవో భేటీ**

హైదరాబాద్, ప్రజాస్వరం:

హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత నివాసయోగ్య నగరంగా తీర్చిదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వం వీలైనంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డిని అనలాగ్ ఏఐ (Analog AI) సీఈఓ అలెక్స్ కిప్‌మన్ (Alex Kipman) భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించారు. ట్రాఫిక్, అర్బన్ ఫ్లడింగ్, సరస్సుల రక్షణ, వాతావరణ అంచనా, పరిశ్రమల కాలుష్య నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కార మార్గాలపై సమావేశంలో చర్చ జరిగింది. 'ఫిజికల్ ఇంటెలిజెన్స్' ఆధారంగా రియల్‌టైమ్ సెన్సార్ నెట్వర్క్, స్మార్ట్ సిటీ నిర్వహణ పద్ధతులను అమలు చేయవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా హైదరాబాద్ సిటీలో ఫిజికల్ ఇంటెలిజెన్స్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఈ ప్రోగ్రాం ఎనిమిది వారాల పాటు అమలుకానుంది. ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులో భాగంగా సీసీటీవీ వ్యవస్థను రియల్‌టైమ్ సిటీ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్‌గా మార్చడం జరుగుతుంది. ట్రాఫిక్, ప్రజా భద్రత, అత్యవసర సేవలను ఏఐ ఆధారిత అంచనాలతో ఒకేచోట సమన్వయం చేస్తారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి లైవ్‌గా మానిటరింగ్ నిర్వహిస్తారు. పైలట్ ప్రోగ్రాం పూర్తయ్యే సమయానికి హైదరాబాద్ దేశంలోనే తొలి ఫిజికల్ ఇంటెలిజెన్స్ సిటీగా మారుతుందనే అంచనాలున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీని పరిశోధన, సుస్థిర పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను ముఖ్యమంత్రి వివరించారు. ఆర్థిక వృద్ధికి ఫిజికల్ ఇంటెలిజెన్స్ అత్యుత్తమ పరిష్కారాలను అందిస్తుందని అలెక్స్ కిప్‌మన్ పేర్కొన్నారు. డిసెంబర్ 8-9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ముఖ్యమంత్రి అలెక్స్ కిప్‌మన్‌ని ఆహ్వానించారు.



# దేశమంతటా సన్న బియ్యం ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి

సహకారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి పలు అంశాలను కేంద్ర మంత్రి ముందు ప్రస్తావించారు సబ్సిడీ విడుదల: పీడీఎస్ కింద సరఫరా చేసిన లెవీ రైస్‌కు సంబంధించిన రూ. 1,468 కోట్ల సబ్సిడీని తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలాగే, పీఎంజీకేఏవై (PMGKAY) అయిదో దశకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న రూ. 343.27 కోట్ల సబ్సిడీని కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం కోటా పెంపు: 2024-25 రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కోటా పెంచాలని కోరారు. 2025-26 ఖరీఫ్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నందున, ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని 80 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

**నిల్వ సామర్థ్యం**


ఎఫ్సీఐ గోదాముల్లో నిల్వ ఇబ్బందులను అధిగమించేందుకు అదనపు బాయిల్డ్ రైస్ ర్యాక్‌లు కేటాయించాలని, రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిల్వ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు కేంద్రం సాయం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులన్నీ సానుకూలంగా పరిశీలిస్తామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి హామీ ఇచ్చారు. అయితే, దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్ అవసరం తగ్గిందని, కాబట్టి మిల్లింగ్‌కు అనువైన ముడి బియ్యం (Raw Rice) రకాల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో మిగులు ధాన్యం నిల్వలను నిర్వహించేందుకు ఎగుమతి అవకాశాలను పరిశీలించాలని కూడా సలహా ఇచ్చారు. ఈ మేరకు ముడి బియ్యం సాగును ప్రోత్సహించేందుకు రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు.

# ఇప్పుడు రేవంత్ ఏం చేస్తారో?

మొదటిపేజీ తరువాయి

పంపుతామని రేవంత్ రెడ్డి అన్నారని, మరి జైలుకు పంపకుండా.. కేంద్రంపై ఎందుకు నెపం వేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి, కేసీఆర్‌కు మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని నిలదీశారు. 42 శాతం రిజర్వేషన్స్ ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిజేపీ నేతల మధ్య అభిప్రాయ భేదాలు అవాస్తవమని, తనపై ఎవరికైనా అభిప్రాయ భేదాలు ఉంటే తీసేయాలని బండి సూచించారు. పార్టీ బలోపేతం కోసం పనిచేయాలి పిలుపునిచ్చారు. నగరాలు, పట్టణాల్లో ఏసీ రూమ్ లో ఉండి మాట్లాడే అర్బన్ నక్సలైట్లు.. అడవిలో ఉండే నక్సలైట్లను లొంగిపోవాలని ఏనాడైనా చెప్పారా అని ప్రశ్నించారు. అర్బన్ నక్సలైట్స్ జల్సాలు చేస్తూ నామినేటెడ్ పదవులు పొందుతున్నారన్నారు. భారత్ ను 2047లో అగ్ర రాజ్యంగా మార్చడమే తమ లక్ష్యమని బండి వివరించారు. మరి నక్సలైట్ల లక్ష్యం ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. తుపాకీలు పట్టి కాల్చి చంపడమే లక్ష్యమా? అని నిలదీశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలుచేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ హామీలు విస్మరించిన సర్కార్ తో ఎందుకు భాగస్వాములు అయ్యారని సంజయ్ ప్రశ్నించారు. నామినేటెడ్ పోస్టులు ఎందుకు తీసుకున్నారని, కమిటీల్లో ఎందుకు ఉన్నారన్నారు. పాటలు, మాటల ద్వారా మైనర్లను రెచ్చగొట్టి అడవుల్లోకి పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అర్బన్ నక్సలైట్లు 10 రోజులు అడవుల్లో తిరిగితే వారికి తెలుసొస్తుందన్నారు. నైతికత ఉంటే ప్రభుత్వంలో భాగస్వాములై పదవులు పొందిన వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద పెద్ద మావోయిస్టులు లొంగిపోతున్నారని, లొంగిపోండి అని చెప్పని మూర్ఖపు సిద్ధాంతం దేనికని నిలదీశారు. అడవుల్లో ఉన్న వాళ్లు ప్రధాని మోదీ అభివృద్ధిని గుర్తించారని, కానీ అర్బన్ నక్సలైట్స్ గుర్తించడం లేదని ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా రాజమౌళి వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందించారు. ఎవరి ఆలోచనలు వారివని, అయితే దర్శకుడు రాజమౌళి దేవుడిని నమ్మేలా ఆ దేవుడు కరుణ కటాక్షాలు కలిగించాలని బండి కోరారు.

టెన్త్ పేపర్ లీక్ కేసును రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు బండి ఒక ప్రకటనలో తెలిపారు. చేయని తప్పునకు తనను జైలుకు పంపారన్నారు. మానవత్వం మరిచి తనపై, బీజేపీ కార్యకర్తలపట్ల క్రూరంగా వ్యవహరించారన్నారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారు జాము వరకు తనను రోడ్లపై తిప్పుతూ ఏదో చేద్దామనుకున్నారని, కార్యకర్తల ధాటికి తట్టుకోలేక జైలుకు పంపారని గుర్తుచేశారు. టెన్త్ హిందీ పేపర్ ను ఎవరైనా లీక్ చేస్తారా? అంటూ జనం నవ్వుకున్నారని పేర్కొన్నారు. ఇన్ని కేసుల విషయంలో కోర్టుల చుట్టూ తిరగలేక ఇబ్బంది పడుతున్నానని, అయినా భరిస్తున్నానంటూ



తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ మెడలు వంచిన పార్టీ బీజేపీ అనే తృప్తి తనకు మిగిలిందన్నారు. ఈ పాపం ఊరికే పోదని, కక్ష సాధింపు చర్యలకు ఫలితం ఉంటుందని సంజయ్ హెచ్చరించారు. తనపై మోపిన కేసులన్నీ అక్రమమైనవని ఈ తీర్పు ద్వారా నిరూపితమైందన్నారు. ప్రజాకంటకంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు వేస్తున్నారన్నారు. తనకు కేంద్ర మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అండగా నిలిచారన్నారు. తనకు అండగా ఉన్న బీజేపీ జాతీయ నాయకత్వానికి, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఘనంగా అంతర్జాతీయ బాలల హక్కుల, జాతీయ గ్రంథాలయ దినోత్సవం
- హాజరైన కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్, నవంబర్ 20(ప్రజా స్వరం ):**

ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థులకు సూచించారు. గురువారం అంతర్జాతీయ బాలల హక్కుల, జాతీయ గ్రంథాలయ దినోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థలో సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ మహనీయుల మార్గంలో వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కొలంబియా యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రంలో పట్టభద్రులయ్యారని, భారత ప్రజలకు మంచి రాజ్యాంగాన్ని రూపొందించారని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు వివిధ భాషల పట్ల పట్టును సాధించుకోవడం వల్ల కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడానికి వీలవుతుందని కలెక్టర్ తెలిపారు. చదువుతోపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరు చిన్నప్పటినుండే ప్రతి ఒక్కరూ కొత్త కొత్త విషయాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తు తీసుకువస్తుందని, మన తల్లిదండ్రులకు కూడా గౌరవాన్ని పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ మెదలుకోవాలని కలెక్టర్ తెలిపారు. చదువే ఒక ఆయుధంగా మలుచుకొని జీవితాన్ని గొప్పగా తీర్చి దిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు. భాష ద్వారానే మన భావాన్ని తెలుపవచ్చని, అందుకే ప్రతి భాష మీద పట్టు సాధించుకోవాలని కలెక్టర్ సూచించారు. మా పెద్దల ద్వారానే నేను కూడా గ్రంథాలయాలకు వెళ్ళే అలవాటును నేర్చుకున్నానని, ప్రతి ఒక్కరు కూడా గ్రంథాలయాలకు వెళ్ళే అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, అదేవిధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా గ్రంథాలయంలో సౌకర్యాలు కల్పించామన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తోడ్పాటు ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బాలల హక్కులపై ప్రతిజ్ఞ డి డబ్ల్యూ ఓ కృష్ణవేణి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వ్యాసరచన, రంగోలి, మెహందీ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, డిపిఆర్ఓ చెన్నమ్మ పాల్గొన్నారు.






# ఆయిల్ ఫామ్ తోటల సాగుతో దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చు

- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్

**రామయంపేట, (ప్రజాస్వరం) :**

ఆయిల్ ఫామ్ తోటల సాగుతో దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో సహకార సంఘం మహోత్సవాల సందర్భంగా పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ తోటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ తోటల సాగు వల్ల జరిగే లాభాలను వివరించారు. రైతులకు మొక్కలు, డ్రిప్పు పరికరాలు సబ్సిడీపై అందిస్తున్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. మూడు సంవత్సరాల పాటు రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తుందని నాలుగో సంవత్సరం నుండి పంట చేతికి వస్తుందని అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ తోటల్లో అంతర్ పంటలు గా పలు పంటలను పండించుకోవచ్చని, వరి పొలాల్లో సైతం ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవచ్చని సూచించారు. రైతులు పండించిన ఆయిల్ ఫామ్ పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సహకార బ్యాంక్ మేనేజర్ శ్వేత మాట్లాడుతూ సహకార వారోత్సవాలు పురస్కరించుకొని తమ బ్యాంకు ద్వారా స్వర్ణ నిధి డిపాజిట్ పథకాన్ని అమలు చేస్తున్నామని, ఏ బ్యాంకులో లేని విధంగా అత్యధికంగా వడ్డీ రేట్లు చెల్లిస్తున్నందున ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు నారాయణ, పిఎసిఎస్ సీఈవో పుట్టి నర్సింలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

- ప్రారంభించిన సీఐ వెంకట్ రాజాగౌడ్

**రామాయంపేట, (ప్రజాస్వరం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో గురువారం లయన్స్ క్లబ్ రామాయంపేట ఆధ్వర్యంలో ఉచిత మెగా నేచురల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీఐ వెంకట్ రాజా గౌడ్, ఎస్సై బాలరాజు ప్రారంభించారు. స్థానిక వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నేచురల్ వైద్యులు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా వైద్య చికిత్సలు చేశారు. ఈ ఉచిత శిబిరం నేటినుండి మంగళవారం వరకు నిర్వహిస్తారని. ఉదయం ఎన్ని గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు, సాయంత్రం నాలుగు నుండి 8:00 వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. మోకాలి నొప్పులు, వెన్ను నొప్పి, తలనొప్పి, మెడ నొప్పి, సయాటికా, బరువు తగ్గడం, పెరగడం, రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్ లాంటి సమస్యలకు వైద్య చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేమే యాదగిరి, ప్రధాన కార్యదర్శి జి తిరుపతి, కోశాధికారి జిపి స్వామి, లయన్స్ క్లబ్ సభ్యులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు




# ఉత్తమ చైర్మన్‌గా వెంకట్ రెడ్డి

**దౌల్తాబాద్ నవంబర్ 20(ప్రజాస్వరం) :**


అఖిల భారత సహకార వారోత్సవాల భాగంగా సందర్భంగా గురువారం సందర్భంగాహైదరాబాద్‌లోని సహకార యూనియన్ భవన్‌లో విశిష్ట సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సహకార రంగ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న దౌల్తాబాద్ మండలానికి చెందిన సహకార సంఘం అధ్యక్షులు అన్నారెడ్డి గారి వెంకట్ రెడ్డి గారికి ఈ అవార్డు లభించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 1995 నుంచి 2025 వరకు దాదాపు మూడు దశాబ్దాల పాటు సహకార సంఘం అధ్యక్షులుగా అత్యున్నత నిబద్ధత, పారదర్శకతతో సేవలందిస్తూ, సంఘానికి కొత్త దిశలో దారి చూపిన వెంకట్ రెడ్డి గారి సేవలు రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయి. రైతుల సంక్షేమం, సభ్యుల అభివృద్ధి, ఆర్థిక పారదర్శకత, నూతన కార్యక్రమాల అమలు వంటి విభిన్న రంగాల్లో ఆయన చేసిన విశేషకృషిని గుర్తించి సహకార యూనియన్ ఎండి గారి చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఎండి ఈ సందర్భం సహకార రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తోందని నిర్వాహకులు తెలిపారు. పెరుగుతున్న పోటి యుగంలో కూడా సహకారం అనే భావనను బలోపేతం చేస్తూ, సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిన వెంకట్ రెడ్డి గారి ప్రయాణం అందరికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు.



# ఫొటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**మేడ్చల్, (ప్రజాస్వరం) :**

మేడ్చల్ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాటికొండ బాలరాజ్, ఉపాధ్యక్షులుగా మంచి నంద కిషోర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.



# ఆపదలో అండగా అఖిలరాజ్ ఫౌండేషన్

**దౌల్తాబాద్, నవంబర్ 20 ప్రజా స్వరం) :**

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం అఖిల రాజ్ ఫౌండేషన్ ప్రధాన ధ్యేయమని ఫౌండేషన్ మండల కార్యదర్శి బొల్లం రాజేష్ తెలిపారు. మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక బాధిత కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేస్తూ ఆయన మాట్లాడారు. పేదరికం కారణంగా జీవనాధారాలు దెబ్బతిన్న కుటుంబాలకు తోడుగా నిలవడమే సంస్థ లక్ష్యమని రాజేష్ పేర్కొన్నారు. విద్యకు దూరం అయ్యే పరిస్థితుల్లో ఉన్న పిల్లలకు సహాయం అందించడం, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నవారికి సాయం చేయడం వంటి కార్యక్రమాల్లో ఫౌండేషన్ ముందుండి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరంపల్లి మాజీ ఉప సర్పంచ్ స్వామి, సంస్థ సభ్యులు దండు భూపాల్, బొల్లం చామంతి శేఖర్, బొల్లం అశోక్, బొల్లం నాగేష్, శ్రీరాముల సుధాకర్, చామంతి రాజు, బొల్లం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మడిదల మున్సిపల్ ఎదుట ధర్నా

**గుమ్మడిదల, నవంబర్ 20 (ప్రజాస్వరం) :**

గుమ్మడిదల మున్సిపల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నాడు గుమ్మడిదల గురువారం నాడుమున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కమిషనర్ గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. వచ్చే పదహారు వేల 600 వేతనము సరిపోవడం లేదని అన్నారు. మున్సిపల్ ఏర్పడి 11 నెలలు పూర్తవుతున్న నేటి వరకు యూనిఫామ్ లు చెల్లించలేదని అన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించిన ఏ ఒక్క కార్మికునికి ఉపయోగపడడం లేదని అన్నారు. విధి నిర్వహణలో కార్మికునికి కాలు విరిగితే ఏ ఒక్క అధికారి నేటి వరకు పట్టించుకోలేదని అన్నారు. అందుకోసం మున్సిపల్ అధికారులు ప్రతి కార్మికునికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామపంచాయతీ ఉన్న కాలం నుండి మున్సిపల్ వరకు విధులు నిర్వహిస్తున్నారని, అందుకోసం అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సబ్బులు, నూనెలు బెల్లం, ప్రతి సంవత్సరం ఇచ్చే రైన్ కోట్సమయానికి ఇవ్వాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని బడ్జెట్లో తగిన నిధులు కేటాయించకపోవడంతో, అనేక సమస్యలు పెండింగ్లోనే ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, గుమ్మడిదల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, కోశాధికారి వీరేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, ప్రధాన కార్యదర్శి మహేష్, సలహాదారులు రమేష్, లింగమ్మ, కిషన్ అమ్మ, కవిత, చంద్రయ్యలు పాల్గొన్నారు.



# పల్లె ప్రకృతి వనమా.. డంపింగ్ యార్డా?





**నార్సింగి నవంబర్ 20 (ప్రజా స్వరం) :**

గత ప్రభుత్వం పల్లెలలో పరిశుభ్రమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలితో పాటు గ్రామాలలో ఆహ్లాదకర వాతావరణం ఉండడం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రం లోని ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. అంతటి మహోద్దేశ్యంతో ప్రజా ధనంతో ఏర్పాటు చేసిన శంఖాపూర్ గ్రామ పల్లె ప్రకృతి వనం కొందరి నిర్లక్ష్యం, అలసత్వం వల్ల చెత్త డంపులుగా మారుతుంది. నిధుల లేమితో గ్రామ పంచాయతీ నుంచి చెత్త సేకరించే ట్రాక్టర్ రెండు మూడు రోజులకు ఒకసారి రావడంతో కొందరు చెత్తను వదిలించు కోవడానికి పల్లె ప్రకృతి వనంలో వేస్తున్నారు. చెత్త పేరుకోవడంతో దుర్గంధంతో పాటు దోమలు వివిధ జంతువులు వచ్చి పిల్లలు, పెద్దలు రోగాల పాలవుతున్నామని, చెత్త విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు తెలిపినా పట్టించుకోవడం లేదని పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంభందిత అధికారులు ఇకనైనా స్పందించి చెత్తను వేయకుండా, వేసిన చెత్తను తరలించడానికి చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు. పల్లె ప్రకృతి వనం లో చెత్త వేస్తున్న విషయమై ఎంపీడీఓ వంగ ప్రీతి రెడ్డిని వివరణ కోరగా క్షేత్ర స్థాయి పర్యటన చేస్తానని, చెత్తను తరలించడానికి వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా తమ వంతు సహాయ సహకారం అందించాలని, చెత్త వేయడం పట్ల అవగాహనతో ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకుంటూ చెత్తను గ్రామ పంచాయతీ నుంచి చెత్త సేకరణ చేసే ట్రాక్టర్ లోనే వేయాలని కోరారు.



## ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ నియామకం

**జగదేవపూర్, ప్రజాస్వరం :**

జగదేవపూర్ మండల కేంద్రంలో మండల ఫోటో గ్రాఫర్ వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ మండల అధ్యక్షులు బీమరి గణేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులు సయ్యద్ మునీర్ ఏకగ్రీవంగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు పడుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ప్రచార కార్యదర్శి కొరమైన యాదగిరి, కోశాధికారి రమేష్,సంఘ సభ్యులు రాజు, గుర్రం శ్రీకాంత్, ఉదయ్ కిరణ్, పిట్టల కనకయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చందంపేట సొసైటీ సీఈవోపై ఫిర్యాదు



**చిన్న శంకరంపేట, (ప్రజాస్వరం) :**

చిన్నశంకరంపేట మండలం చందంపేట ప్రాథమిక సహకార సంఘం సీఈవో పాషాపై ధర్పల్లి మాజీ సర్పంచ్, రైతు సిద్దిరామిరెడ్డి డీసీఓ కరుణాకర్‌కు ఫిర్యాదు చేశారు. తన క్రాప్ లోన్ రూపాయలలో సుమారు రూ.70,000 అవకతవకలకు పాల్పడ్డాడని ఆరోపించారు. అలాగే, తన ఖాతాలో జమ కావలసిన రిబేట్ మొత్తాన్ని కూడా చెల్లించలేదని తెలిపారు. సీఈవో పాషాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సమయం వృధా చేసుకోకండి



- **జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి**

**దౌల్తాబాద్ నవంబర్ 20( ప్రజా స్వరం) :**

పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు షెడ్యూల్ విడుదల కావడంతో సమయం వృధా చేయకుండా పరీక్షలకు సన్నదం కావాలని వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో తరగతి గదులు, గ్రౌండ్, కిచెన్, టాయిలెట్లు మొదలైన వాటిలో శుభ్రమైన, ఆకుపచ్చ వాతావరణాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. పాఠశాల అభ్యాస వాతావరణం మరియు విద్యార్థుల విద్యా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో మాట్లాడి అభ్యాస ఫలితాల గురించి చర్చించడం జరిగిందన్నారు. పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు బాగా సిద్ధం కావాలని ఆయన సూచించారు. సమయం వృధా చేయకుండా ఏ సబ్జెక్టులో ఎలాంటి అవమానాలు ఉన్న సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులతో అనుమానాలు నివృత్తి చేసుకోవాలన్నారు. సబ్జెక్టులపై కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని మీరు చదువుతున్న పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని పేర్కొన్నారు.



## మృత్యువుతో పోరాడి చివరికి ఓడిన సుచిత్ గౌడ్

**దౌల్తాబాద్, నవంబర్ 20 (ప్రజాస్వరం) :**

దౌల్తాబాద్ పట్టణానికి చెందిన లోతుమడ్ల సుచిత్ గౌడ్ (25) గత నెల రోజులుగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యుతో పోరాడాడు. వైద్యుల చికిత్స కొనసాగుతున్నప్పటికీ పరిస్థితి విషమించి గురువారం ఆయన కన్నుమూశాడు. సుచిత్ గౌడ్ మరణంతో లోతుమడ్ల కుటుంబం విషాదంలో మునిగిపోయింది. మృతుడికి భార్య మాధవి, ఐదు సంవత్సరాల లోపు వయసు గల ఇద్దరు చిన్నారులు ఉన్నారు. అకస్మాత్తుగా కుటుంబంలోని అండగా నిలిచిన యువకుడు కోల్పోవడంతో వారి భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. యువ వయసులోనే ప్రాణాలు కోల్పోయిన సుచిత్ మరణం స్థానికంగా తీవ్ర విచారాన్ని కలిగించింది. దౌల్తాబాద్ ప్రజలు కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.

## మనస్థాపానికి గురై వివాహిత ఆత్మహత్య

**దౌల్తాబాద్ నవంబర్ 20 (ప్రజాస్వరం)**



డబ్బుల విషయంలో ఇద్దరు మహిళల మధ్య ఫోన్ లో జరిగిన వివాదానికి మనస్థాపం చెంది వివాహిత ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన రాయపోల్ మండలం సయ్యద్ నగర్ లో గురువారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని సయ్యద్ నగర్ గ్రామానికి చెందిన సయ్యద్ షాదాన్ బీ (28) వారి తోటి కోడలు సయ్యద్ గౌరీబీ ఇద్దరి మధ్య డబ్బుల విషయంలో తగాదా ఏర్పడగా ఫోన్ లో గొడవ పెట్టుకొని షాదాన్ బీ ని గౌరీబీ బూతు మాటలు తిట్టింది. అట్టి మాటలకు మనస్థాపం చెందిన షాదాన్ బీ ఈనెల 10వ తేదీన సోమవారం వారి ఇంట్లో ఉన్న కిరోసిన్ ఒంటిపై పోసుకుని నిప్పు అంటించుకుంది. అది గమనించిన స్థానికులు మంటలు ఆర్పేసి చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం షాదాన్ బీ మృతి చెందారు. షాదాన్ బీ మరణ వాంగ్మూలంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పరిశీలన



**చిన్న శంకరంపేట, నవంబర్ 20 (ప్రజాస్వరం) :**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ నమూనాలను గృహ నిర్మాణ శాఖ డిఈ యాదగిరి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న శంకరంపేట మండలంలో ఇప్పటివరకు 77% నిర్మాణాలు జరుగుతున్నాయని మండలంలో మొత్తం 467 ఇల్లు మంజూరు కాగా వాటిలో 160 ఇండ్లు రూపులేవల్లో ఉన్నాయని, 152 ఇండ్లు బేస్మెంట్ లేవలో పనులు నడుస్తున్నాయని ఐదు ఇండ్లు పూర్తిచేసుకుని ప్రారంభోత్సవం కూడా చేసుకోవడం జరిగిందని తెలిపారు, జిల్లాలో చిన్న శంకరంపేట మండలం ఐదవ స్థానంలో ఉన్నదని లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు, ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లోకేష్, ఎంపీడీవో దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కోసం పోరాడింది సీపీఐ పార్టీనే



- **సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పైశ్య పద్మ**

**జవహర్ నగర్, నవంబర్ 20, ప్రజాస్వరం:**

నిరుపేదల కోసం పోరాడిన పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు వైశ్య పద్మ అన్నారు గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బస్సు ప్రచార జాత వివిధ జిల్లాలను ముగించుకొని జవహర్ నగర్ జవహర్ నగర్ చేరుకున్న సందర్భంగా సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటపల్లి శంకర్ అధ్యక్షతన కాప్రా మండల సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పైశ్య పద్మ గారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ అవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి సందర్భంలో దేశవ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలను నిర్వహించుకొని ఖమ్మంలో లక్షలాదిమంది ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆ బహిరంగ సభను జయప్రదం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా జాతాలను నిర్వహిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పోరాటాలను ప్రజలకు తెలియజేస్తూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే నటువంటి సాయుధ పోరాటం దానివల్ల 3000 గ్రామాలను విముక్తి చేయడం 10 లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉన్నదని అన్నారు అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో భూ పోరాటాలు నిర్వహించి వందలాది ఎకరాల ను లక్షలాది మంది ప్రజలకు 60 గజాల భూములను ఇచ్చి ఇల్లు స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలను ఇప్పించినటువంటి చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూ ప్రజా సమస్యలను తీర్చడంలో పెద్దన్న పాత్ర వహిస్తూ నేటికీ 100 సంవత్సరాలుగా ప్రజల గుండెల్లో జీవిస్తూ ప్రజల సమస్యలను తీర్చేది కేవలం కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అందుకే ఈ దేశంలో కమ్యూనిజం ఏ ప్రయత్నమని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్ బోస్ ,సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ ఉమా మహేష్ రాష్ట్ర రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి దామోదర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్, ఎస్ శంకర్రావు, డిజి సాయిలు గౌడ ,నిమ్మల నర్సింలు స్వామి హరినేంద్ర రావు ధర్మేంద్ర సత్యప్రసాద్ సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ సిహెచ్ దశరథ సిపిఐ కాప్రా మండల దర్శనం యాదగిరి జిల్లా కౌన్సిల్ మెంబర్ తప్పెట్ల రాములు గౌడ్ జిల్లా గిరిజన సమైక్య అధ్యక్ష కార్యదర్శులు శ్యామల, లత వి స్వరూప నాయక్ కాప్రా మండల సహాయ ,కార్యదర్శులు లక్ష్మీనారాయణ మోతె రాజేశ్వరి గిరి ప్రసాద్ నగర్ శాఖ కార్యదర్శి కొండ సత్యం సాగర్ ఏ ఐ టి యు సి మండల నాయకులు ఎల్లయ్య, కీసర మండల సహాయ కార్యదర్శి రవి నాయక్ గిరిప్రసాద్ నగర్ సహాయ కోదాసు జయమ్మ, కవిత కార్యదర్శి నాని సిపిఐ నాయకులు అశోక్ చారి, రాజు నాయక్, మల్లిక నరసింహ, శ్యామ్ దాస్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- **విద్యార్థి దశనుండే బ్యాంకు సేవలపై అవగాహన**
- **విద్యార్థుల్లో ఆర్థిక సాకారత పెంపుకు**
- **ప్రిన్సిపల్ మధుశ్రీ, స్టూడెంట్ కౌన్సిలర్ శివకుమార్**

**దౌల్తాబాద్, నవంబర్ 20( ప్రజాస్వరం ) :**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం బ్యాంకింగ్ రంగంపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ మధుశ్రీ వాత్సవ ఆధ్వర్యంలో, స్టూడెంట్ కౌన్సిలర్ పై పైబి. శివకుమార్ సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థ, ఖాతా ప్రారంభం నుండి నిత్య బ్యాంకింగ్ సేవల వరకు పూర్తి మార్గదర్శకతను అందించారు. స్టూడెంట్ కౌన్సిలర్ బి.శివకుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆర్థిక సేవలను సరిగ్గా అర్థం చేసుకుని, భవిష్యత్తులో సురక్షితంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక సూచనలు ఇచ్చారు. తెలియని లింకులు, ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయకూడదని, సైబర్ ఫ్రాడ్ ఎదురైనప్పుడు వెంటనే హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి సి సి బి బ్యాంక్ మేనేజర్ ఎల్లయ్య, ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ హాజరై బ్యాంకింగ్ రంగంలో జరుగుతున్న మార్పులు, యువతకు అందుబాటులో ఉన్న సేవలు, డిజిటల్ లావాదేవీల ప్రాధాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డి.రాజు, ఎస్.దయానంద్, జై భాగ్యమ్మ, సుధాకర్, ఈ. శ్రీనివాసరెడ్డి, డి. పవన్‌కుమార్, జి. నాగేశ్వర్‌రావు, రమ్య, శ్రీనివాస్, ఎం. సంపత్, ఎం. మంతా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు విధించలేం

- **గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం**
- **సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు**

**హైదరాబాద్, ప్రజాస్వరం:**

గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండిరగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడిరచింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండిరగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడిరచింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండిరగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు.శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీం కోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశిరచింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# మోడరన్ స్కూల్‌లో మెగా హెల్త్ క్యాంప్ హోరెత్తింది

**కాప్రా,నవంబర్ 20ప్రజాస్వరం:**

మల్లాపూర్ డివిజన్ సూర్యనగర్ కాలనీలోని మోడరన్ హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్-మీరపేట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మోడరన్ స్కూల్ ఫౌండర్ జి.ముత్యంరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో అపోలో, సియోన్ కాన్సర్ క్లినిక్, ఎం.ఎస్.రెడ్డి లయన్ కంటి ఆసుపత్రి వైద్య బృందాలు సేవలు అందించాయి. ముత్యంరెడ్డి ఈ సందర్భంగా సూర్యనగర్ కాలనీ అభివృద్ధికి రూ.40,000 చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నా రెడ్డి, రెండవ గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి, మూడవ గవర్నర్ మండల సురేష్ కలిసి తదితరులు శిబిరాన్ని ప్రారంభించారు. సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి-దంత పరీక్షలు, ల్యాబ్ టెస్టులు,ఉచిత మందుల పంపిణీ నిర్వహించగా స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నిశ్శబ్దశక్తి నాబార్డ్

**మొదటిపేజీ తరువాయి**

దాదాపు 22 లక్షల కుటుంబాలకు 21,000 కోట్ల రూపాయల ఉపశమనం అందించాం అన్నారు.కొనుగోలు వ్యవస్థను విస్తరించి పారదర్శకంగా మార్చాం,రైతులకు నేరుగా, సమయానుసారం మద్దతు అందుకునేలా రైతు భరోసా అమలు చేస్తున్నాం అనే డిప్యూటీ సీఎం వివరించారు.సాగునీరు, డిజిటల్ పంట రికార్డులు, కోత తర్వాతి మౌలిక వసతులలో పెట్టుబడులతో గ్రామీణ కుటుంబాల్లో బలమైన నమ్మకాన్ని పునరుద్ధరించాం అని తెలిపారు.సంక్షోభ సమయాల్లోనే కాదు, రైతుల ప్రతి రోజూ అభివృద్ధి పయనంలో ప్రజా ప్రభుత్వం తోడుగా ఉంటుంది ఇది మా నిబద్ధత ఇది అన్నారు.నాబార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రథమ EARTH సమ్మిట్‌లో పాల్గొనడం నాకు లభించిన గొప్ప గౌరవంగా అన్నారు.ఈ సమ్మిట్ పేరు మనకు ఒక ముఖ్యమైన సత్యాన్ని గుర్తుచేస్తుందిభారత దేశ బలం చివరకు దాని నేలలోనే ఉంది, దాని గ్రామాలలో ఉంది, మన రైతుల్లో ఉంది, ప్రతికూలతను సమృద్ధిగా మార్చే వారి నిశ్శబ్ద ధైర్యంలో ఉందన్నారు.ఈ జాతీయ కార్యక్రమం హైదరాబాద్‌లో ప్రారంభం కావడం చాలా సముచితం. దూరదృష్టి కలిగిన జాతీయ నాయకులు నిర్మించిన సంస్థల పునాదిపై ఈ నగరం ఎదిగింది అని తెలిపారు.వ్యవసాయం గురించి మనం మాట్లాడినప్పుడు,సంస్థాగత విప్లవం లేకుండా ఏ గ్రీన్ రేవల్యూషన్ కూడా సాధ్యం కాదని గుర్తు చేసుకోవాలి,ఈ సత్యాన్ని అర్థం చేసుకున్న నాయకులు మన దేశానికి లభించటం ఒక వరం అని వివరించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ “మిగతా అన్నీ ఆగొచ్చు, వ్యవసాయం ఆగకూడదు” అనే నమ్మకంతో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, సాగునీటి సంఘాలు, శాస్త్రీయ పరిశోధనా సంస్థలువంటి వ్యవస్థాగత నిర్మాణాన్ని సృష్టించారు అని తెలిపారు. ఇందిరా గాంధీ ముఖ్యంగా గ్రీన్ రేవల్యూషన్ కాలంలో ఆమె చూపిన ధైర్యంరైతుకు భారత ప్రభుత్వ సంపూర్ణ అండ లభించేలా చేసిందన్నారు.మన ప్రాంతానికి చెందిన డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఉచిత విద్యుత్, గ్రామీణ ఆరోగ్య వసతులు, SHGs కు మద్దతు వంటి రైతుకేంద్రీకృత సంక్షేమ నమూనాతో దయ, అభివృద్ధి రెండూ కలిసిపోవచ్చని నిరూపించారు అన్నారు.ఇవాళ నాబార్డ్ ఎదుట నిలుచుని చూస్తుంటేభారత అభివృద్ధి కథలో పెద్ద భాగం అనేదిసంస్థలను నిర్మించిన కథ అని మరలా గుర్తొస్తుంది అన్నారు. ఆ జాతి నిర్మాణ కాలంలో పుట్టి, శాంతిగా పనిచేస్తూ నిలిచిన గొప్ప సంస్థల్లో నాబార్డ్ అత్యుత్తమమైనదిగా నిలిచింది అని డిప్యూటీ సీఎం తెలిపారు.నాబార్డ్ ఎప్పుడూ ప్రచారం కోసం పోరాడిన సంస్థ కాదు కానీ నాబార్డ్ లేకపోతే గ్రామీణ భారత్ ఇవాళ ఇలా ఉండేది కాదు అన్నారు.PACs ఆధునికీకరణ, సహకార సంస్థల బలోపేతం,వ్యవసాయ డిజిటలైజేషన్, FPOలకు సుస్థిర శక్తి ఇవ్వడం గ్రామీణ భారత పునరుద్ధరణ వెనుక ఉన్న నిశ్శబ్ద శక్తి నాబార్డ్ అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు.




## ఏఐవైఎఫ్ నిర్మాణ విస్తృత స్థాయి సమావేశాన్ని
# జయప్రదం చేయండి

**హైదరాబాద్, ప్రజాస్వరం:**

ఈనెల 29వ తేదీన ఆత్మకూరు పట్టణంలో జరగనున్న ఏఐవైఎఫ్ జిల్లా స్థాయి నిర్మాణ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ఎండి. కుతుబ్ పిలుపునిచ్చారు. గురువారం అమరచింత హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో సమావేశానికి సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. జిల్లాలోని యువకులు, యువతులు, మహిళలు, అభ్యుదయ భావాలు గల వారందరూ పెద్దఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు, మండల కార్యదర్శి ఏ.అబ్రహం, పట్టణ కార్యదర్శి రవీందర్, భాస్కర్,శ్యాంసుందర్,సౌలు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# సౌదీ మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**మొదటిపేజీ తరువాయి**

ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. బీఆర్ఎస్ తరపున మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. అవసరమైన సహాయ, సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. మృతదేహాల తరలింపు లేదా ఇతర ఏమైనా కార్యక్రమాలు చేయాల్సి ఉంటే, వాటిని పూర్తి చేయడానికి విదేశాంగ అధికారులతో స్వయంగా మాట్లాడతామని తెలిపారు. మరణించిన వారి పట్ల పూర్తి శ్రద్ధ వహించడానికి ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ పక్షాన తమ బృందం సౌదీ అరేబియాకు వెళ్లారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి మహమ్మద్ అలీ, ముఠా జై సింహ, మాజీ బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలి

- **ప్రభుత్వ స్థలాలో నిర్మించిన పెదల ఇండ్లు రెగ్యులరైజ్ చేయాలి**
- **మత్తుకు బానిసైన యువతను బయటికితెచ్చే ప్రయాత్నం చేస్తాం**
- **బీజేపీ కేసులు పెట్టి బలపడాలని చూస్తోంది**
- **కాంగ్రెస్ పెదలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు**
- **సంక్షేమ పథకాలు అమలు చేయలేకే కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని మండిపాటు**
- **జాగృతి జనం బాట కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్, ప్రజాస్వరం :**

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పెద్ద పెద్ద విల్లాలున్న సంపన్నుల కంటే పేదలు అత్యధిక ఉన్నారని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ పేదలు నివాసించే బస్తీలల్లో చిద్రమైన రోడ్లు, సకాలం నీరు రాక ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వివరిస్తున్నట్లు కవిత అన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో కల్వకుంట్ల కవితి గురువారం పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బీఏ నగర్ బస్తీ వాసులు దీపం కిందనే నీడ ఉన్నట్లు ఇక్కడ పేదలు,పేద బస్తీలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఫ్రీ కరెంట్ , సబ్సీడి గ్యాస్ మహిళాలకు రూ.2500 లాంటి ఆరు గ్యారంటీలు హామీ అమలు జరగడం లేదని ఆరోపించారు. మున్సిఫల్ అధికారులను బస్తీ వాసులు అడిగితే లీడర్లు చెప్పితే తప్పా పని జరగదనే సమాధానం ఇస్తున్నారని వివరించారు. స్థానికంగా ఉండే స్మశాసనం నుంచి పాములు ఇండ్లల్లోకి వస్తున్నాయని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారని కవిత తెలిపారు.ఇదే నియోజకవర్గంలో 2014లో 64 చెరువులు ఉంటే అనేక చెరువులు కబ్జా అయ్యాయని ఆరోపించారు.మూసాపేటలో యువత పెద్ద ఎత్తున్న పాల్గొని మద్యంమత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు.యువత మత్తుకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు చెపడుతామని కల్వకుంట్ల కవిత అన్నారు. అదేవిధంగా మద్యం, మత్తుకు బానిసైన వారిని విముక్తి కోసం ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్ డివిజన్‌లోని భూపాల్ నగర్‌లో 45 యేండ్లుగా 25 ఎకరాల స్థలంలో 2వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే ఇక్కడి పేదలకు ఆ భూములు రెగ్యూలరైజ్ చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఇక్కడి సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రస్తుతమున్న ల్యాండ్‌కు అదనంగా మరోచోట ప్రభుత్వం ఫారెస్ట్ శాఖకు కేటాయించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా భూ పోరాటం చేసి పట్టాలు ఇప్పిస్తామని జాగృతి తరుపున కవిత హామీ ఇచ్చారు. షాబాద్ మండలంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం ఇవ్వాలని రిలేదీక్షలు చేస్తున్న వాళ్లకు కవిత మద్దతు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ కేటాయించే వరకు ఎన్నికలు నిర్వహించోద్దని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాట చేసిన విధానమే ఇప్పుడు షాబాద్ మండల కేంద్రంలో కనిపిస్తోందన్నారు. ఇదే ధైర్యంతో పోరాడి బీసీల హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా పార్టీలల్లోని నాయకులంతా ఐక్యంగా పోరాటం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమ క్రమంగా రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని కవిత ఆరోపించారు.జాగృతి ఇంకా పార్టీగా మారలేదుగానీ నా కమిట్ మెంట్ కొనసాగుతుందన్నారు. నాలుగేళ్ల క్రితం మహిళ బిల్లు కోసం ఢిల్లీలో పోరాటం చేసినప్పుడే బీసీల కోసం పోరాటం చేస్తానని చెప్పానని అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నాను... ఇప్పుడు ఆ పార్టీలో లేకపోయినప్పటికి పోరాటంలో రాజీ లేదన్నారు. షాద్ నగర్ హస్పిటల్‌లో జరిగిన కొన్ని సంఘటనలు గతంలో విన్నామని కవిత సిబ్బందికి గుర్తు చేశారు. ఈ విషయాలు తెలుసుకునేందుకే ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసినట్లు వివరించారు. వంద పడుకల కొత్త భవనం పూర్తైనప్పటికి షిఫ్ట్ చేయాలేదు త్వరలోనే చేస్తామని సిబ్బంది తెలిపారు. సిబ్బంది, చికిత్సకు సంబంధించిన విషయాలను క్షుణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ ఆసుపత్రిలో 28 మంది స్టాఫ్ నర్సులకు బదులుగా 12 మంది మాత్రమే ఉన్నారని వివరించారు.గైనకాలజిస్టుల డాక్టర్లు ఆరుగురే ఉన్నప్పటికి గత నెలలో 101 డెలవరీలు చేశారని అన్నారు. డాక్టర్లు సిబ్బందిపై ఒత్తిడి లేకుండా పని చేయించుకోవాలని కవిత సూచించారు. అరకోర వసతులతో కూడా వైద్య సేవలందిస్తున్నందుకు కవిత ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వాళ్లు పేదవాళ్లే కావడంతో ప్రేమతో చూసుకోవాలని వైద్యులను, సిబ్బందిని కవిత కోరారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఈ హాస్పిటల్ ఉందని, ఈ జిల్లా వాసి ముఖ్యమంత్రి కావడంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో ట్రిపుల్ ఆర్ నిర్వాసితులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశం అయ్యారు. భూములు కొల్పోతున్న రైతులకు నేను అండగా ఉంటానని కవిత ధైర్యం చెప్పారు. భూమి కొల్పోయే 200 మంది రైతులకు కేవలం ఎకరం, అర ఎకరం విస్తీర్ణం ఉన్నవాళ్లేనని అన్నారు. పెద్దవాళ్ల భూములు కాపాడేందుకు పేదల భూములను లాక్కోవడం సరికాదన్నారు. ఏఏ పెద్దల భూములను రక్షిస్తున్నారో వారి జాబితాను బయటపెట్టి భవిష్యత్తు కార్యచరణ రూపోందిస్తామని భూ నిర్వసితులకు కవిత హామీ ఇచ్చారు. రీజనల్ రింగు రోడ్డు కట్ట పాములా వంకర్లుగా తిరుగుతుందా అని ఎద్దేవ చేశారు. అన్ని దిక్కుల్లో ఒకేవిధామైన పద్దతి ఉండాలని డిమాండ్ చేశారు. నాలుగుసార్లు మార్పులు చేశారంటే ఎదో విషయం దాగుందని కవిత అన్నారు. ఈ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అవసరమైతే ప్రధాని మోడిని కలిసి సమస్యలు వివరిస్తామని తెలిపారు. స్థానిక ఎంపీని కూడా కలిసి అడుగుదామని కవిత అన్నారు. రైతులకు అన్యాయం చేసే ఎంతటి వారినైనా నీలదిద్దామని హామీ ఇచ్చారు. ఆడబిడ్డ కళ్లల్లో ఆనందం చూడాలి... గానీ దుఖం చూడటం ఎంత వరకు సబబు అని ప్రభుత్వాలను నిలదీశారు.తెలంగాణ జాగృతి అందరికి అండగా ఉంటుందన్నారు. సమస్య పరిష్కారం కోసం ఎంతవరకైన కోట్లాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీనాచారీ, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, దుగుంట్ల నరేష్ తదితరులు పాల్గోన్నారు.



## జమ్మిగడ్డలో అమావాస్య అన్నప్రసాదం

**జమ్మిగడ్డ,నవంబర్ 20(ప్రజాస్వరం):**
అమావాస్య సందర్భంగా జమ్మిగడ్డ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.జమ్మిగడ్డ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు,డాక్టర్ ఎస్.రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ నాయకత్వంలో ప్రతి నెల అమావాస్య నాడు సాకేత్ రోడ్‌లోని గణేష్ మందిరం ఎదురుగా ఈ సేవా కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘం నాయకులు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## నా కార్యకర్త అను కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,నవంబర్ 20(ప్రజాస్వరం):**
కాలనీ ప్రజలు అందరికీ నమస్కారం! ఈరోజు తెలుగుదేశం పార్టీ చేపట్టిన నా కార్యకర్త అను కార్యక్రమంలో పాల్గొని గాజువాక శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో కాలని యొక్క అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించి కాలనీకి కావలసినటువంటి
1. మార్కెట్ ప్రదేశం మరియు చిన్న పిల్లలకు ఆట స్థలం కేటాయించి వారు ఆడుకునే విధంగా ఎక్విప్మెంట్ ను అలాగే వృద్ధులు మరియు పెద్దలు నడవడానికి వాకింగ్ ట్రాక్ కూర్చోవడానికి పార్కును ఏర్పాటు చేయమని చెప్పడం జరిగింది
2. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా పిల్లలు చదువుకోవడానికి అవసరమైనటువంటి స్కూలును ఓపెన్ చేయమని చెప్పడం జరిగింది
3. కాలనీకి సంబంధించి రహదారులు రిపేరు గురించి చర్చించడం జరిగింది





ఇవన్నీ కూడా గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 88 వ వార్డు కార్పొరేటర్ మొల్లి.ముత్యాల నాయుడు సహకారంతో జీవీఎంసీ నిధులతో వీలైనంత తొందరలో సమకూర్చడం జరుగుతుంది అని మనకు చెప్పడం జరిగింది. కావున ఎమ్మెల్యే కి కార్పొరేటర్ కి మన కాలనీ తరపున ధన్యవాదములు తెలియజేయడం జరిగింది

## అప్పుల బాధతో ఇన్సూరెన్స్ డబ్బుల కోసం.. బట్టల షాపుకు నిప్పు పెట్టిన యజమాని

- **కుట్రను ఛేదించి ముగ్గురిని అరెస్టు చేసిన కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు - ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి.**

**కరీంనగర్,నవంబర్ 20 (ప్రజాస్వరం):**
కరీంనగర్ నగరంలోని కోర్టు చౌరస్తాలో గల 'మహాలక్ష్మి ఫ్యాషన్ మాల్'లో జరిగిన అగ్ని ప్రమాదం కేసును (Cr.No 440/2025) త్రీ టౌన్ పోలీసులు ఛేదించారు. ఇది ప్రమాదవశాత్తు జరిగింది కాదని, ఇన్సూరెన్స్ డబ్బుల కోసం యజమానే ఉద్దేశపూర్వకంగా చేసిన పని అని పోలీసులు తేల్చారు
కేసు వివరాలు షాపు యజమాని సంగం రాజేశ్ వ్యాపారంలో నష్టాలు రావడం, అప్పుల బాధ ఎక్కువ కావడంతో ఇన్సూరెన్స్ డబ్బులు క్లెయిమ్ చేసి బయటపడాలని పథకం వేశాడు. ఇందులో భాగంగా తన వద్ద పనిచేసే రాకేశ్, మధు లతో కలిసి కుట్ర పన్నాడు. ఘటనకు ముందు షాపులోని విలువైన బట్టలను రహస్యంగా తరలించి, అనంతరం పెట్రోల్ పోసి షాపుకు నిప్పంటించారు. అనంతరం ఏమీ తెలియనట్లు రాజేశ్ డయల్ 100కు ఫోన్ చేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. పోలీసులు లోతుగా విచారణ జరిపి, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించారు. నేరానికి వాడిన పెట్రోల్ బాటిల్, సెల్ ఫోన్ మరియు తరలించిన బట్టలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారు సంగం రాజేశ్ (షాపు యజమాని) రాకేశ్ (వర్కర్) మధు (గుమస్తా)



### రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోలుకు

# ఇబ్బందులు కలిగించవద్దు

- **కొనుగోలు కేంద్రంలో వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలి.**
- **వడ్లు 17 శాతం తేమ ఉంటే కొనుగోలు చేయాల్సిందే.**
- **గత సీజన్ లో ఇచ్చిన వడ్లను త్వరగా మిల్లింగ్ చేసి ఎఫ్ సి ఐ కి అప్పగించాలి.**
- **ఇందిరా మహిళా శక్తి చీరను 18 సంవత్సరాలు దాటిన మహిళలకు అందేలా చూడాలి.**
- **రాష్ట్ర ఆబ్కారి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.**





**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 20(ప్రజాస్వరం):**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా త్వరగా కొనుగోలు చేసి వెంటనే డబ్బులు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఐడిఓసి మీటింగ్ హాల్ లో స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి లతో కలిసి వరి కొనుగోలు పై ఐకెపి, సహకార సంఘం కొనుగోలు కేంద్రాల యజమానులు, రైస్ మిల్లర్లు, ఏపిఎం లతో సమీక్ష నిర్వహించారు. రైతులు వడ్లు కొనుగోలు కేంద్రానికి తెచ్చినప్పుడు 17 శాతం తేమ ఉండి తాలు, మట్టి లేకుంటే తూకం చేసి రైతుకు అక్కడే రసీదు ఇవ్వాలని సూచించారు. రైతు నుండి వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రసీదు ఇవ్వాలని కోరారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు రానున్న మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను తరలించడానికి 350 లారీలు అవసరం కానుండడంతో ఆ స్థాయిలో ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు లారీలు పెట్టకపోవడం వల్ల వడ్లు సకాలంలో దించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంచి పైన రెండు శాతం తేమ పైన మరో రెండు శాతం అదనంగా తూకం తీసుకుంటున్న మిల్లర్లు మిల్లుకు వచ్చిన ధాన్యం నుండి ఒక్క కిలో కూడా తరుగు తీయడానికి వీలులేదని హెచ్చరించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రభుత్వ అధికారి నియమించి వాట్సాప్ గ్రూప్ ద్వారా తక్షణమే సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో గత ఐదేళ్ల నుండి మిల్లర్లు దాదాపు 400 కోట్ల రూపాయల ధాన్యం ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉందని వాటిని వెంటనే రికవరీ చేయాలని కలెక్టర్ కు సూచించారు. ధాన్యం ఇవ్వని మిల్లులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగించాలని కోరారు.

**మిల్లర్లు 10 శాతం గ్యారెంటీ ఇవ్వడానికి ఇబ్బందులేంటి.?**
ఇతర రాష్ట్రాల్లో మిల్లర్లు 100 శాతం బ్యాంకు గ్యారంటీ ఇస్తున్నారని ఇక్కడ కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వడానికి ఇబ్బందులు ఏమున్నాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి మిల్లర్లను ప్రశ్నించారు. బ్యాంకు గ్యారంటీ ఇచ్చి ధాన్యం దించుకోవాలని ఇతర జిల్లాలకు అమ్మవద్దని సూచించారు. కొనుగోలు చేసిన దొడ్డుబడ్లు



వారం రోజుల నుంచి కొనుగోలు కేంద్రం నుండి తరలించడం లేదని రైతులు తన దృష్టికి తెచ్చారని వెంటనే యుద్ధ ప్రాతిపదికన మిల్లులకు తరలించాలని సూచించారు. ఇందిరమ్మ చీరలను 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళలకు అందేలా చూడాలని కోరారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్, మార్కెట్ చైర్మన్లు శ్రీనివాస్ గౌడ్, ప్రమోదిని,గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 14న వలిగొండలో జరుగు టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృత సమావేశమును జయప్రదంచేయండి

**వలిగొండ,నవంబర్ 20(ప్రజాస్వరం):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TSUTF)యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశం డిసెంబర్ 14న సాయి గణేష ఫంక్షన్ హాల్,మెయిన్ రోడ్ వలిగొండ నందు నిర్వహిస్తున్నట్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య తెలిపారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘం సమావేశంలో ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఈ సమావేశములలో ప్రభుత్వ విద్యా రంగము మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఈ సమావేశాల్లో చర్చిస్తామని, వాటి పరిష్కార మార్గాలకు సంబంధించిన భవిష్యత్తు కర్తవ్యాలుగా నిర్ణయించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.అనిత, ఎన్. వెంకటేశ్వర్లు, కే. వెంకటయ్య,అంబటి శ్రీనివాసు,ఈ. శ్రీనివాస్ రెడ్డి, సైదారెడ్డి, డి సుమీల, ఎల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది :చైర్మన్: ఈదుల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ముత్యాలు కో చైర్మన్స్: ఎస్ అనిత సైదా రెడ్డి, కోశాధికారి ఎన్.వెంకటేశ్వర్ల ఉపాధ్యక్షులు కె.వెంకటయ్య, అంబటి శ్రీనివాస్,సుమీల, క్రిష్ణవేణి మిగిలిన సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.




## స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి




- **రాష్ట్ర ఎన్నికల సంఘం మిషనర్ రాణి కుముదిని**

**కరీంనగర్,నవంబర్ 20 ప్రజాస్వరం):**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్ధవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,డిఆర్వో వెంకటేశ్వర్లు,జెడ్పి సీఈవో శ్రీనివాస్,జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.



## ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం

- **రాజశేఖర్ హత్య దుర్మార్గమైన చర్య అని, సభ్య సమాజం తలదించుకునేలా ఉంది**
- **ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హామీ**

**రంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 20(ప్రజాస్వరం):**
ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హామీ ఇచ్చారు. ఫరుక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఇటీవల హత్యకు గురైన ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని గురువారం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య కమిషన్ సభ్యులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర రాజశేఖర్ హత్య దుర్మార్గమైన చర్య అని, సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. దీనిని మానవతావాదులు, మేధావులంతా ఖండించాలని అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు జీవితఖైదు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీనికి ఎస్సీ ఎస్టీ కమిషన్ సహకరిస్తుందని ఆయన అన్నారు. రాజశేఖర్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు లేదా డబుల్ బెడ్రూం ఇంటిని ఇప్పించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీంతో పాటు అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి 5 ఎకరాల భూమిని కేటాయించేలా చూస్తానని ఆయన తెలిపారు. అనంతరం రాజశేఖర్ కుటుంబానికి రూ.4 లక్షల 12 వేల 500ల చెక్కును చైర్మన్ వెంకటయ్య అందజేశారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంట కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డిసిపి పూర్ణ చంద్ర, షాద్ నగర్ ఆర్డీవో సరిత, ఫరూక్ నగర్ తహసిల్దార్ నాగయ్య, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రామారావు, ఇతర అధికారులు ఉన్నారు.



## స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

- **రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

**జోగులాంబ గద్వాల జిల్లా, నవంబర్ 20(ప్రజాస్వరం):**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి,ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు,అదనపు కలెక్టర్లు,పంచాయతీ అధికారులతో సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ,ఓటరు జాబితా అభ్యంతరాలు,పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ,శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు.ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్ధవంతంగా అమలు చేయాలని,ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు.2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు,అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగరావు, అడిషనల్ ఎస్పీ శంకర్,డిపిఓ నాగేంద్రం,ఎంపీడీవోలు ,సంబంధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దాం ఎస్సై నందికర్

**జోగులాంబ గద్వాల జిల్లా, నవంబర్ 20(ప్రజాస్వరం):**

ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ లో విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన నష ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్సై నందికర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు త్వరగా అలవాటు పడే వ్యక్తులు యువతని అని భావించి డ్రగ్స్ అమ్మేవారు యువకుల్ని టార్గెట్ చేసుకొని వారికి అలవాటు చేసి బానిసలుగా మారుస్తున్నారని తెలిపారు.కావున యువకులు ఒక మంచి లక్ష్యంతో చదువు,భవిష్యత్తుపై ఆలోచన చేస్తూ డ్రగ్స్ బారిన పడకుండా, చెడు అలవాట్లకు లోను కాకుండా తల్లిదండ్రుల ఆశయ సాధన ధ్యేయంగా కష్టపడాలన్నారు. విద్యార్థులు ఎప్పుడైతే తమ భవిష్యత్తు మరియు తల్లిదండ్రుల ఆశయం మేరకు లక్ష్యసాధనలో దృష్టి పెడతారో అప్పుడు డ్రగ్స్, చెడు అలవాట్ల బారిన పడకుండా ఉంటారన్నారు .ఈ అవగాహన కార్యక్రమంతో విద్యార్థుల్లో మార్పు వచ్చి మంచి సాధించాలన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్చార్జి ప్రిన్సిపల్ నరసింహ సార్ మాట్లాడుతూ సమాజాన్ని నిర్మించడంలో యువత కీలకమని వారికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే వారు అలవాటు పడకుండా సమాజాన్ని మంచివైపు నడిపిస్తారని కావున ఇటువంటి కార్యక్రమాన్ని తలపెట్టిన వి హెచ్ పి,బజరంగ్దళ్ వారికి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో భారత దేశ అభివృద్ధిని అడ్డుకోవాలన్న వారు యువతకి డ్రగ్స్ అలవాటు అయ్యేటట్లు చేసి వారి యొక్క భవిష్యత్తును నాశనం చేసి సమాజాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు ,విదేశాల నుండి ఇతర రాష్ట్రాలు నుండి వివిధ మార్గాల ద్వారా సరాఫర్ చేస్తూ ఇతర తిండి పదార్థాల రూపంలో కూడా విద్యార్థులకు చేరవేసి వాటికి బానిసలు చేసి వారి జీవితం నాశనం చేస్తున్నారన్నారు.డ్రగ్స్ కు అలవాటయితే ఏకాగ్రతను కోల్పోవడం మరియు వారి యొక్క ఆరోగ్యం పై దృష్టి పెట్టక వారి తల్లిదండ్రుల ఆశయాన్ని,వారి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు అన్నారు.కావున సమాజంలో యువకులు వాటి పారిన పడకుండా ఒకవేళ ఎవరైనా ఈ డ్రగ్స్ అమ్మినట్లు లేదా ఎక్కడైనా దొరికినట్లు భావిస్తే వెంటనే 14446 నెంబర్ కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పని మోహన్రావు జిల్లా బాధ్యులు జిహెచ్చి వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దగ్గర అవడానికి ఇది సరైన వయసు కనుక విద్యార్థులు ఈ వయసులో అటువంటి వాటి వైపు వెళ్లకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ధర్మ రక్షణలో, దేశ రక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ సందర్భంగా డ్రగ్స్ లేని సమాజం కొరకు అవసరమైన గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ మనికృష్ణ, వి.హెచ్.పీ జిల్లా అధ్యక్షులు ఫణిమోహన్ రావ్,జిల్లా సహ కార్యదర్శులు మనోజ్ రెడ్డి, కె.వెంకటేష్, రవి కుమార్ RSS అయిజ ఖండ కార్యవాహ వాగుబాయి తిరుమలేష్,కళాశాల అధ్యాపక బృందం, వి.హెచ్.పీ కార్యకర్తలు రామాంజనేయులు, శివ ప్రసాద్,M తిరుమలేష్, కె.తిమ్మప్ప,తిరుమలేష్ మరియు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# పోలీసులపై పెరిగిన భరోసా.. 'డయల్ 100' అద్భుత విజయం!

- **ఆపదలో మేమున్నామంటూ ఒక్క కాల్‌తో ముందుకొస్తున్న కరీంనగర్ పోలీసులు**
- **కరీంనగర్ కమీషనరేటులో విజయవంతంగా అమలవుతున్న "నేర నివారణాత్మక పోలీసింగ్" (ప్రివేంటివ్ పోలీసింగ్) విధానం.**
- **10 నెలల్లో 43 వేల మందికి తక్షణ సాయం**
- **మహిళల్లో పెరిగిన చైతన్యం - ధైర్యంగా ఫిర్యాదులు**
- **నేరాల నియంత్రణలో 'బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్' భేష్**
- **కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం**

**కరీంనగర్,నవంబర్ 20 (ప్రజాస్వరం):**

"ఆపదొస్తే 100కి కాల్ చేయండి.. పోలీసులు క్షణాల్లో మీ ముందుంటారు.." అనే నినాదం కరీంనగర్ కమీషనరేటులో వందశాతం అమలవుతోంది. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం రెట్టింపయ్యింది. ఏ చిన్న సమస్య వచ్చినా, అర్ధరాత్రి ఆపద వచ్చినా 'డయల్ 100' ఆపద్బాంధవుడిలా మారుతోంది. జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ, బ్లూ కోల్ట్స్ సిబ్బంది అంకితభావం వెరసి.. గడిచిన 10 నెలల్లో (జనవరి 1, 2025 నుండి అక్టోబర్ 31, 2025 వరకు) ఏకంగా 43,105 మంది బాధితులకు పోలీసులు అండగా నిలిచారు. ఇది కేవలం సంఖ్య మాత్రమే కాదు.. 43 వేల సార్లు పోలీసులు ప్రజల చెంతకు చేరి వారికి భరోసా కల్పించిన వైనం.

**సమస్య చిన్నదైనా.. స్పందన వేగవంతం:**

గతంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితుల నుండి, నేడు ఫోన్ చేస్తే చాలు పోలీసులు ఇంటి ముందే వాలతున్నారంటే 'డయల్ 100' ఎంత విజయవంతమైందో అర్థం చేసుకోవచ్చు. *మొత్తం కాల్స్‌లో అత్యధికంగా 22,830 కాల్స్ చిన్న చిన్న తగాదాలు, న్యూసెన్స్ (Others/ Nuisance) వంటి వాటికి సంబంధించినవే ఉన్నాయి. దీన్ని బట్టి గొడవ పెద్దది కాకముందే పోలీసులు జోక్యం చేసుకుని, కౌన్సిలింగ్ ఇచ్చి శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టమవుతోంది.

**మహిళల్లో వెల్లువెత్తిన ధైర్యం:**

మహిళా భద్రత విషయంలో జిల్లా పోలీసులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఒకప్పుడు వేధింపులను మౌనంగా భరించే మహిళలు, ఇప్పుడు ధైర్యంగా డయల్ 100ని ఆశ్రయిస్తున్నారు. గత పది నెలల్లో 5,641 మంది మహిళలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తెచ్చారు. దీనివల్ల ఎంతోమంది మహిళలకు తక్షణ రక్షణ లభించడమే కాకుండా, నేరస్థులకు పోలీసులు గట్టి హెచ్చరికలు జారీ చేయగలిగారు. ఈ చైతన్యం మహిళా సాధికారతకు నిదర్శనం.

**పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత సేవలు:**

అర్బన్ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ డయల్ 100 సేవలు విస్తృతం అయ్యాయి. అత్యధిక జనసాంద్రత కలిగిన కరీంనగర్ టూ టౌన్ (5,176 కాల్స్), కరీంనగర్ వన్ టౌన్ (5,006 కాల్స్) పరిధిలో పోలీసులు రికార్డు స్థాయిలో సేవలు అందించారు. కరీంనగర్ నగర శివార్ల పరిధిగాగల కొత్తపల్లి (3,803), కరీంనగర్ రూరల్ (3,486) స్టేషన్ల పరిధిలోనూ ప్రజలు పోలీసు సేవలను విస్తృతంగా వినియోగించుకుంటున్నారు.

**ప్రాణదాతలుగా పోలీసులు:**

కేవలం నేరాలే కాదు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా ప్రజలు అంబులెన్స్ కంటే ముందు 100కే కాల్ చేస్తున్నారు. ఇలా 2,288 రోడ్డు ప్రమాద ఘటనల్లో పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించి ఎంతోమంది ప్రాణాలను కాపాడారు. అలాగే 561 ఆత్మహత్యాయత్న ఘటనల్లో సమయానికి స్పందించి నిండు ప్రాణాలను నిలబెట్టారు. మొత్తంగా చూస్తే.. కరీంనగర్ జిల్లాలో 'డయల్ 100' అనేది కేవలం ఒక నంబర్ కాదు, అది ప్రజల రక్షణ కవచం అని ఈ గణాంకాలు ఘంటాపథంగా చెబుతున్నాయి.

**కొన్ని ఉదాహరణలు;**

1. కొత్తపల్లి మండలం బావుపేటలో కుటుంబ గొడవలతో వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన సన్నీ (దయాసాగర్) అనే యువకుడిని కానిస్టేబుల్ విజయరావు రక్షించారు. గత జూన్ నెలలో 01వ తేదీన ఆదివారం డయల్ 100 సమాచారం అందగానే ఘటనా స్థలానికి చేరుకున్న కానిస్టేబుల్, యువకుడికి కౌన్సిలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి అతన్ని సురక్షితంగా కిందకు దించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ విజయరావును అప్పటి ఎస్సై సాంబమూర్తి అభినందించారు.

2. కుటుంబ సమస్యలతో శనివారం అర్ధరాత్రి ఎల్ఎండీ డ్యామ్ వద్ద ఆత్మహత్యకు యత్నించిన వేల్పుల సంపత్ (39) అనే వ్యక్తిని బ్లూ కోల్ట్స్ హోంగార్డు మామిడిపల్లి శ్రీనివాస్ సమయస్ఫూర్తితో కాపాడారు. బాధితుడికి కౌన్సెలింగ్ ఇచ్చి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను సీపీ గౌష్ ఆలం అభినందించారు.







**ప్రజల నమ్మకానికి నిదర్శనం - ఈ అంకెలే సాక్ష్యం!**

(01.01.2025 నుండి 31.10.2025 వరకు)

* మొత్తం అందిన పిలుపులు: 43,105
* చిన్న సమస్యలు & న్యూసెన్స్ పరిష్కారం (Others): 22,830
* వ్యక్తిగత తగాదాల నివారణ (Bodily Offences): 8,754
* మహిళలకు రక్షణగా (Women Safety): 5,641
*ఆస్తిరక్షణలో (Property Offences): 3,031
*క్షతగాత్రులకు సాయం (Accidents): 2,288
* ప్రాణాలను కాపాడినవి (Suicide Attempts): 561,

కమీషనరేట్ వ్యాప్తంగా ఈ పది నెలల్లో డయల్ 100 ద్వారా అత్యధిక సేవలు అందించిన మొదటి మూడు పోలీసు స్టేషన్లు వరుసగా:

* కరీంనగర్ టూ టౌన్ (5,176)
* కరీంనగర్ వన్ టౌన్ (5,006)
* కొత్తపల్లి (3,803)

**పోలీసు కమీషనర్ గౌష్ ఆలం వివరణ - విజ్ఞప్తి:**

న్యూసెన్స్ కాల్స్ ఎక్కువగా రావడం ఆందోళనకరం, "డయల్ 100" సేవలు ప్రజల అత్యవసర సమస్యలను పరిష్కరించేందుకు అత్యంత కీలకమైనది. అయితే, మొత్తం 43,105 కాల్స్‌లో, 22,830 కాల్స్ న్యూసెన్స్, పునరావృత కాల్స్‌గా నమోదవడం పోలీసు విభాగానికి భారంగా మారుతోంది. ఈ కాల్స్ వల్ల నిజమైన అత్యవసర ఫిర్యాదులపై స్పందనలో ఆలస్యం ఏర్పడే అవకాశం ఉన్నదాని సీపీ తెలిపారు. "డయల్ 100" సేవలను అవసరం ఉన్నప్పుడు మాత్రమే వినియోగించండి. అవాస్తవ లేదా అప్రయోజక కాల్స్ చేయవద్దు" అని సీపీ గౌష్ ఆలం ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- **రంగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వెన్షన్**
- **విద్యార్థినీల నినాదాలతో దద్దరిల్లిన చేవెళ్లే భారీ ర్యాలీ నిరహించి కన్వెన్షన్ నిర్వహించడం జరిగింది.**
- **ఎస్ఎఫ్ఐకేంద్ర కమిటీ సభ్యురాలు మమత**




**చేవెళ్ల నవంబర్ 20(ప్రజాస్వరం):**

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత అన్నారు. గురువారం రోజున చేవెళ్లలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మమత హాజరై మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని అగ్రహం వ్యక్తం చేసారు షి టీమ్స్ ఎక్కడ కూడా సరిగ్గా పని చేయడం లేదని మహిళల పై హత్యాచారాలు రోజు రోజు కి పెరిగి పోతున్నాయి. అని వాటిని అరికట్టడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని అన్నారు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికంగా హత్యాచార ఘటనలు పెరిగిపోతున్నాయి భేటీ బచావో బేటి పడావో అని నినాదాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు పనికి వస్తున్నాయి కానీ నిజంగా జరిగే దుర్మార్గాలను అరికట్టడంలో ఏమాత్రం కూడా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు లేకుండా వ్యవహరిస్తున్నాయా అన్నారు. కళాశాలలో మహిళలపై ర్యాగింగ్ ఘటనలు ప్రతిరోజు చూస్తున్నాము ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో హత్యాచారం జరుగుతున్న కానీ వాటిని పెట్టడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు ఉండటం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్ వసతివి హాల్లో ఉన్న విద్యార్థినిలకు నేర్పించండి ప్రభుత్వాన్ని కోరారు వారికి అండగా ఉంటూనే ఆడపిల్లను పుట్టనిద్దాం చదవనిద్దం కాపాడుకుందాం స్కూటీల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు సంక్షేమ హాస్టల్ వసతి గృహా లో విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు విధులను కేటాయించడంలో పూర్తిగా విఫలమైంది కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాశయ్య కరుణ చేయడం సరికాదన్నారు అనంతరం జిల్లా కన్వెన్షన్ కమిటీ 10 మంది సభ్యులతో ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ గా జిల్లా కో కన్వీనర్ అంబిక, కీర్తన, కమిటీ సభ్యులు, అమ్ములు, అక్షిత, మానస, నందిని, నవమి, మౌనిక, ప్రియాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె వై ప్రణయ్, బి. శంకర్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీకాంత్, తరంగ్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు, శ్రీనివాస్, సహాయ కార్యదర్శి, చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, సింధు, వంశీ, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శి, ఇర్ఫాన్, మాల చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యులు యశ్వంత్, పవన్ కుమార్, విష్ణు, నవీన్, విష్ణు గుప్త, తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలలో గుండెపోటు తెలంగాణ భక్తుడు మృతి

**శంకర్ పల్లి నవంబర్ 20(ప్రజాస్వరం):**




రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, బుల్కాపూర్ గ్రామంలో విషాదం శబరిమలై పవిత్ర శబరిమలై యాత్రలో ఘోర విషాదం చోటు చేసుకుంది. అయ్యప్ప దర్శనానికి వెళ్తున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ భక్తుడు గుండెపోటుతో కన్నుమూశారు. మృతుడిని శంకర్ పల్లి మండలం, బుల్కాపూర్ గ్రామానికి చెందిన గుంతల మల్లికార్జున్ రెడ్డిగా గుర్తించారు. మల్లికార్జున్ రెడ్డి శబరిమలై ప్రధాన ఆలయానికి చేరుకునే మార్గంలో, పవిత్ర పదునెట్టాంబడి (18 మెట్లు) ఎక్కేందుకు సిద్ధమవుతున్న సమయంలో తీవ్రమైన గుండెపోటుకు గురయ్యారు. వెంటనే తోటి భక్తులు, అక్కడున్న భద్రతా సిబ్బంది సహాయక చర్యలు చేపట్టినా, అప్పటికే ఆయన తుది శ్వాస విడిచినట్లు తెలుస్తోంది. మల్లికార్జున్ రెడ్డి మృతి వార్తతో బుల్కాపూర్ గ్రామంలో, వారి కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి


## శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సినీ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి

**శంకర్‌పల్లి: నవంబర్ 20 (ప్రజాస్వరం):**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11 శతాబ్దానికి చెందిన శ్రీ మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో గురువారం కార్తీకమాస అమావాస్యను పురస్కరించుకుని టాలీవుడ్ సినీ గేయ రచయిత రామ జోగయ్య శాస్త్రి దంపతులు స్వామి వారికి పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, అర్చకులు సాయి శివ, ప్రమోద్ ఆయనను స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉన్నారు



## భద్రం బీ కేర్ ఫుల్ బ్రదరూ...




**హైదరాబాద్ నవంబర్ 20(ప్రజాస్వరం):**

శీతాకాలంలో ఫ్లూ వల్ల న్యుమోనియా వంటి తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.ఫ్లూ లక్షణాలు సాధారణ జలుబు కంటే ఎక్కువగా ఉండి జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు, విపరీతమైన అలసటతో వస్తాయి. కాబట్టి, శీతాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి**

చల్లని గాలి ముక్కు, ఊపిరితిత్తులకు నేరుగా చేరుతుంది, కాబట్టి బయటకు వెళ్ళేటప్పుడు మఫ్లర్ లేదా మాస్క్ ధరించండి. ఈ సీజన్‌లో వైరస్‌లు త్వరగా వ్యాపిస్తాయి, కాబట్టి మీ చేతులను తరచుగా కడుక్కోండి లేదా హ్యాండ్ శానిటైజర్‌ను ఉపయోగించండి.

**ఇంట్లోకి తాజా గాలి..**

ఇంట్లోకి తాజా గాలి ప్రవహించనివ్వండి. గదిలోకి వెలుపల గాలి ప్రవహించేలా కిటికీలను కాసేపు తెరవండి. నీరు ఎక్కువగా తాగండి. చలికాలంలో చాలా మంది తక్కువగా నీరు తాగుతారు, దీని వలన నిర్జలీకరణం జరుగుతుంది. రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినండి. పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు, డ్రై ఫ్రూట్స్, విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి.

**ధూమపానం నుండి దూరంగా ఉండండి...**

సిగరెట్లు ఊపిరితిత్తులను బలహీనపరుస్తాయి. న్యుమోనియా ప్రమాదాన్ని అనేక రెట్లు పెంచుతాయి. ఫ్లూ, న్యుమోనియా టీకాలు వేయించుకోండి. పిల్లలు, వృద్ధులు ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ముఖ్యంగా ఫ్లూ, న్యుమోనియా టీకాలు వేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ టీకాలు వారిని తీవ్రమైన ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. శీతాకాలంలో అంటువ్యాధులు చాలా వేగంగా వ్యాపిస్తాయి, కాబట్టి జబ్బుపడిన వ్యక్తుల నుండి కొంత దూరం పాటించండి.

ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
21.11.2025
శుక్రవారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com




# రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

- **రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి**
- **జిల్లా అధికార యంత్రాంగానికి సూచించిన రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**రంగారెడ్డి జిల్లా నవంబర్ 20(ప్రజాస్వరం):**

రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. గురువారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి డిసిపిలు సత్యనారాయణ, పూర్ణ చంద్రరావు, ఉదయ్ రెడ్డి, ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్.సి.,ఎస్.టి అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో ల్యాండ్ మరియు అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధి కమిటీలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య అదనపు కలెక్టర్, డి.సీ.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. అధికారులు ఎస్.సి, ఎస్.టి గురుకుల పాఠశాలలను వసతి గృహాలను తరచు తనిఖీలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన విద్యను అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్.సి, ఎస్.టిలకు వేధింపులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు కమిషన్ తరపున తీసుకున్నట్టు తెలిపారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన అన్ని రకాల కేసులను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రతి నెల రోజులకు ఒకసారి ఎస్.సి, ఎస్.టి సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్, ఎస్పీలకు, ఎస్సీ కమిషన్ చైర్మన్ సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ భూమి సమస్యలపై ఆర్డీవోలతో ఎంక్వయిరీ చేయించి ఎస్.సి, ఎస్.టి లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్.సి., ఎస్.టిల సంక్షేమం కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు వసతి గృహాల సమస్యల కోసం పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్, ఎస్.సి., ఎస్.టి కమిషన్ చైర్మన్ కు వివరించారు జిల్లాలో ఉన్న సమస్యలను త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, డిఆర్ఓ సంగీత, డిసిపిలు సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, ఉదయ్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామరావ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామావేశ్వరి దేవి, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓలు చంద్రకళ, వెంకట్ రెడ్డి, సరిత తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిందితుడికి ఉరిశిక్ష... సంచలన తీర్పు వెలువరించిన వికారాబాద్ జిల్లా కోర్టు

- **2019లో భార్య, ఇద్దరు పిల్లలను హత్యచేసిన ప్రవీణ్**
- **నేరం తీవ్రత, ఆధారాలను పరిశీలించి ఉరిశిక్ష విధించిన కోర్టు**
- **ఇనుప రాడ్డుతో భార్య, కుమార్తెను చంపి, కుమారుడిని గొంతు నులిమి చంపిన ప్రవీణ్**

**వికారాబాద్ నవంబర్ 20(ప్రజాస్వరం):**

భార్య, పిల్లల హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2019లో వికారాబాద్ జిల్లాకు చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లలను హత్య చేశాడు. అనంతరం దానిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఈ కేసు విచారణలో నిందితుడిపై నేరం రుజువైంది. నేరం యొక్క తీవ్రత, ఆధారాలను పరిశీలించిన వికారాబాద్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీనివాస్ రెడ్డి నిందితుడికి ఉరిశిక్ష విధించారు. వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో ప్రవీణ్ ఆరేళ్ల క్రితం ఈ హత్యలకు పాల్పడ్డాడు. మొదట భార్యతో గొడవపడ్డాడు. ఆ తర్వాత ఆమెను, ఐదేళ్ల కుమార్తెను ఇనుప రాడ్డుతో బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం తొమ్మిదేళ్ల కుమారుడి గొంతు నులిమి చంపేశాడు. హత్య చేసిన తర్వాత తాను కూడా ఆత్మహత్య చేసుకోవాలనుకున్న ప్రవీణ్, ఆ తరువాత మనసు మార్చుకుని పోలీసులకు లొంగిపోయాడు.




# సమయం రానుంది మిత్రమా


- **వారంలో షెడ్యూల్..!**
- **సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడంటే..?**

**తెలంగాణ బ్యూరో నవంబర్ 20(ప్రజాస్వరం):**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు దశల్లో నిర్వహించేందుకు ఎస్ఈసీ ప్రణాళికలు రూపొందించింది. డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 20లోపు ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఎలక్షన్ కమిషన్ తాజాగా జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించింది. ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా, ఎటువంటి లోపాలు లేకుండా చేపట్టాలని కలెక్టర్లకు ఈ సందర్భంగా కఠిన సూచనలు జారీ చేసింది. ఇటీవలే కేబినెట్ భేటీలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రజాపాలన వారోత్సవాలు పూర్తయిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ తీర్మానించింది. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. ఈ వారోత్సవాల తర్వాత ఎన్నికలు జరగనున్నాయి.

**నోటిఫికేషన్ రిలీజ్ అయ్యాక..**

గతంలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు ఇటీవల ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ ఆర్డినెన్స్ జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే రిజర్వేషన్లు 50శాతానికి మించడానికి వీలు లేదంటూ హైకోర్టు వాటిని కొట్టేసింది. హైకోర్టు నిర్ణయంతో స్థానిక ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. మరోవైపు ఈ నెల 24లోగా ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధమవడం గమనార్హం.




# స్థానిక ఎన్నికల్లో మాదే పైచేయి

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**

స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా హుజురాబాద్ నియోజకవర్గంలో మాదే పై చేయి అని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈటల మాట్లాడుతూ... గ్రామపంచాయతీలలో పాలకమండలి లేక రెండు సంవత్సరాలు అవుతుందని, గ్రామ పంచాయతీలోని వర్కర్స్ కు జీతాలు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంతో తనకు ఎనలేని బంధం ఉందని భారతీయ జనతా పార్టీ తరఫున యువకులకు ప్రజలతో సంబంధం ఉన్నవారికి బీఫామ్ ఇచ్చి గెలిపించుకుంటామని తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో అత్యధిక గ్రామ పంచాయతీ సర్పంచుల భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని, ఎంపిటిసి,జడ్పిటిసి, పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల్లో నేనే ముందుండి ప్రజల ఆదరణతో మా నాయకులను గెలిపిస్తానని, గతంలో ఎన్ని వేల ఓట్ల మెజార్టీతో గెలిచామో ఇప్పుడు అలాగే గెలిపిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకొని చూసుకున్నారని హుజురాబాద్ గడ్డను నేనెప్పటికీ మర్చిపోనని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట మట్టి పాల అయిందనీ ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. సన్న వడ్ల బోనస్ గతంలో ఇవ్వలేదని అవి కూడా కలిపి ఇప్పుడు ఇవ్వాలని అన్నారు. పత్తి పంట వర్షానికి ఎర్రబడి పోయి పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు రావడం లేదు ఎకరానా ఏడు క్వింటాలే సీసీఐ కొనుగోలు చేస్తాననీ తెలిపిన నిబంధనలు వదిలేసి ప్రభుత్వం రైతుల పత్తి మొత్తం కొనుగోలు చేయాలని తెలిపారు. నేను హుజూరబాద్ నియోజకవర్గంలో తట్టెడు మట్టి పోయలేదు అన్నారు కొందరు నాయకులు. ఇప్పుడు వారు 100 స్పీడ్ లో వెళ్తున్న రోడ్లు ఎవరు వేయించారు నేను కాదా అని ప్రశ్నించారు.




# కొండెక్కిన "కోడుగుడ్డు" ధర..!

- **"గుడ్డు" మాంసాహారం కాకపోవడంతోనేనా..**
- **సామాన్యుడు తెలియని స్థితిలో..**
- **కూరగాయల ధరతో సమానంగా గుడ్డు ధర**

**ప్రజాస్వరం, దుబ్బాక నవంబర్ 20:**

నిరుపేదలు కోడిగుడ్డు కర్రీ తోనే కాలం వెళ్లదీసుకునే రోజుల్లో కోడుగుడ్డు ధర ఏకంగా ఆకాశాన్ని అంటుంది.. నాడు రూ. 4 ఉన్న కోడి గుడ్డు ధర ప్రస్తుతం రూ. 7 కు చేరంది. కోడుగుడ్డు తినాలంటే కూడా సామాన్య ప్రజలు వెనక ముందు అవుతున్నారు. కూరగాయల ధర కంటే కోడిగుడ్ల ధర ఎక్కువ ఉందని ప్రజలు అంటున్నారు. కార్తీక మాసం, అయ్యప్ప దీక్షల సమయంలో వినియోగం తగ్గిన కానీ ధర మాత్రం పెరుగుతా ఉంది. ప్రస్తుత చలికాలం కాబట్టి కోళ్ల ఫారం లో కోళ్లు చనిపోవడం వల్లధర తగ్గినట్లు తెలుపుతున్నారు.



# నేడు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్..

**ప్రజాస్వరం, దుబ్బాక, నవంబర్ 20:**

దుబ్బాక మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గవర్నమెంట్, తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సైన్స్ చెకుముకి పోటీలు శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని జె.వి.వి కన్వీనర్ ఎస్ బుచ్చిబాబు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మోడల్ స్కూల్ లచ్చపేటలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి నిర్వహించబడుతుందని మీ పాఠశాలల విద్యార్థులను ఉదయం: 10గంటలకు పదవ ;తొమ్మిదవ; ఎనిమిదవ (10వ; 9వ; 8వ) తరగతుల నుండి ఒక్కొక్క విద్యార్థులను తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేటకు తీసుకురావాల్సిందిగా మనవి. విద్యార్థుల యొక్క పేర్లతోపాటు పాఠశాల స్థాయిలో విజేతలు గా గెలుపొందిన విద్యార్థుల వివరాలు తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చ పేట సమర్పించగలరు. మండల స్థాయి గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపబడును.

# పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలి

- **అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి**
- **నర్మెట లోని పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన కలెక్టర్**

**ప్రజాస్వరం, నంగునూరు నవంబర్ 20 :**

నంగునూర్ మండలం లోని నర్మేట గ్రామంలో 300కోట్లతో నిర్మాణం చేస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారంభానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ లోపల బీటీ రోడ్ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. రోడ్ వెంబడి చెట్ల పొదలు తొలగించాలి. పబ్లిక్ మీటింగ్ కి వివిధ జిల్లాల నుండి ప్రజల సమీకరణ కోసం వాహనాల ఏర్పాటు పార్కింగ్ కోసం పక్కన గల టిజిఐఐసి స్తలం లో చదును చెయ్యాలని, విఐపి పార్కింగ్, హెలిప్యాడ్ తయారి చేయాల్సిందిగా అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలకు కావలసిన అన్ని అనుమతులు తీసుకుని ప్రారంభానికి సంబంధించిన పనులను పక్కా ప్రణాళికలతో పగడ్బందిగా సిద్ధం చెయ్యాలని ఆయిల్ ఫైడ్ అధికారులను ఆదేశించారు. అందరూ అధికారులు సమన్వయం తో పని చేసి ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, ఆయిల్ ఫైడ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఆయిల్ ఫైడ్ ఇంజనీర్ శ్రీకాంత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.







EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999